తీన్మార్
తెలుగు దినపత్రిక

## వియత్నాంలో అమెరికా కూటమి రక్తచరిత్ర!

వియత్నాం! స్వాతంత్ర్యం కోసం, మూడు సామ్రాజ్యవాద దేశాల కబంధహస్తాల నుంచి విముక్తి కోసం, మూడున్నర దశాబ్దాల పాటు అపార రక్తం ధారపోసి, త్యాగాలు చేసిన ఒక చిన్న దేశం. ఇలాంటిది ప్రపంచంలో మరొకటి లేదు. ఖండాలన్నింటినీ తన చెప్పుచేతల్లో ఉంచుకొనేంత బలం కలిగిన అమెరికా సేనలను ప్రాణాలు దక్కితే చాలు బతుకుజీవుడా అంటూ పారిపోయేట్లు చేసి ప్రజాశక్తితో ఎంత పెద్ద మిలిటరీనైనా మట్టికరిపించవచ్చు అని నిరూపించిన దేశం కూడా అదే!! అలాంటి వీర గడ్డకు చెందిన గుయన్ థీ ధాన్ (62) వేసిన కేసును తొలిసారిగా విచారించిన దక్షిణ కొరియా కోర్టు వియత్నాంలో మారణకాండకు దక్షిణ కొరియా మిలిటరీ కారణమని ఫిబ్రవరి మొదటి వారంలో సంచలనాత్మక తీర్పునిచ్చింది. ఫ్రెంచి వలసగా ఉన్న వియత్నాంను రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ ఆక్రమించింది. అది పతనమైన తరువాత తిరిగి ఫ్రాన్స్ ఆక్రమణ లోకి వెళ్లింది. దాన్ని ఓడించిన తరువాత అమెరికా రంగంలోకి దిగి ఉత్తర వియత్నాం లోని సోషలిస్టు సమాజాన్ని, కమ్యూనిస్టులను, దక్షిణ వియత్నాంలోని జాతీయవాదులు, కమ్యూనిస్టులను అణచేందుకు చూసింది. దానికి మద్దతుగా తైవాన్‌లో తిష్టవేసిన చాంగ్‌కై షేక్ మిలిటరీ, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, లావోస్, కంపూచియా, ఫిలిప్పైన్స్, థారులాండ్, దక్షిణ వియత్నాం మిలిటరీలు వచ్చాయి. ఉత్తర, దక్షిణ వియత్నాంలలోని కమ్యూనిస్టులకు మద్దతుగా చైనా, సోవియట్ యూనియన్, ఉత్తర కొరియా, లావోస్, కంపూచియాల్లోని కమ్యూనిస్టు గెరిల్లాలు బాసటగా నిలిచారు. వియత్నాంలో అమెరికా కూటమి జరిపిన మారణకాండకు గురికాని గ్రామం, పట్టణం లేదంటే అతిశయోక్తి కాదు. ప్రతి చెట్టూ, పుట్ట, రాయి, రప్ప దేన్ని కదిలించినా దుర్మార్గాలు–వాటికి ప్రతిగా పోరులో ప్రాణాలర్పించిన వారి కథలు, గాథలు వినిపిస్తాయి. అతివల కన్నీటి ఉదంతాలు కోకొల్లలు. అలాంటి మారణకాండలో ఏడు సంవత్సరాల ప్రాయంలో గాయపడి కోలుకున్న గుయన్ థీ ధాన్ అనే 62 ఏళ్ల మహిళ 2020లో వేసిన కేసులో దక్షిణ కొరియా రాజధాని సియోల్ లోని ఒక కోర్టు తీర్పునిచ్చింది. దక్షిణ కొరియా మిలిటరీ జరిపిన దారుణంలోనే ఆమె గాయపడిందని చెప్పటమే గాక, కేసులో ప్రభుత్వం చేసిన వాదనలన్నింటినీ తోసిపుచ్చి ఆమెకు మూడు కోట్ల వన్‌లు (24 వేల డాలర్లు) నష్టపరిహారం ఇవ్వాలని ఆదేశించింది. దీని మీద ప్రభుత్వ అప్పీలు చేస్తుందా? మరొకటి చేస్తుందా అన్నది వెంటనే వెల్లడి కాలేదు. ఫాంగ్ హట్ సమీపంలోని ఫాంగ్ నీ అనే వియత్నాం గ్రామంలో 1968 ఏప్రిల్ 12న దక్షిణ కొరియా మిలిటరీ మూకలు నిరాయుధులైన పౌరులపై అకారణంగా జరిపిన కాల్పుల్లో 70 మంది మరణించగా 20 మంది గాయపడ్డారు. వారిలో గుయన్ థీ ధాన్ ఒకరు. ఆ ఉదంతంలో ఆమె తల్లి, సోదరుడితో సహా కుటుంబంలోని ఐదుగురు మరణించారు. ఈ ఘటన గురించి అమెరికా మిలిటరీ రికార్డులలో నమోదు చేశారు. ఒక దక్షిణ కొరియా మిలిటరీ జవాను గెరిల్లాల కాల్పుల్లో గాయపడిన తరువాత ఇది జరిగినట్లు పేర్కొన్నారు. అంటే గెరిల్లాలనేమీ చేయలేక సాధారణ పౌరుల మీద కక్ష తీర్చుకున్నట్లు స్పష్టం అవుతున్నది. ఈ దారుణానికి ఒడిగట్టిన తరువాత గెరిల్లాల దాడికి భయపడి సైనికులు పారిపోయినట్లు అమెరికా రికార్డుల్లో ఉంది. దశాబ్దాల పాటు సాగిన దుర్మార్గం, దాన్ని ప్రతిఘటిస్తూ సాగిన పోరులో మరణించిన వారి కచ్చితమైన సంఖ్యలు అందుబాటులో లేవు. అనేక మందిని అంతర్ధానం చేశారు, మిలిటరీ మరణాలను దాచారు. వియత్నాం పోరును రెండు భాగాలుగా చూడవచ్చు. 1945లో జపాన్ దురాక్రమణ నుంచి తిరిగి ఫ్రాన్స్ ఆక్రమించిన తరువాత 1954 జులై 21 వరకు ఒకటి, తరువాత జరిగిన పరిణామాలను రెండో అంకంగా చెబుతున్నారు. ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా సమాచారం ప్రకారం 1945 నుంచి 1954 వరకు ఫ్రెంచి సామ్రాజ్యవాదులతో కమ్యూనిస్టు నేత హొచిమిన్ తదితరుల నేతృత్వంలో సాగిన పోరును చరిత్రకారులు తొలి ఇండోచైనా వార్‌గా పిలిచారు. ఈ పోరులో కమ్యూనిస్టు గెరిల్లాలు, సాధారణ పౌరులు మూడు నుంచి ఐదు లక్షల మంది వరకు ప్రాణాలర్పించారు. ఫ్రెంచి దళాలు, వారితో చేతులు కలిపిన స్థానికులు, కొద్ది మంది ఫ్రెంచి పౌరులు మొత్తం 92 నుంచి లక్షా పదివేల మంది వరకు మరణించారు. ఈ పోరు ముగింపు మరొక కొత్త పరిణామాలకు నాంది పలికింది. జెనీవాలో కుదిరిన ఒప్పందం ప్రకారం వియత్నాంను ఉత్తర–దక్షిణ భాగాలుగా విభజించారు. ఉత్తర వియత్నాం కమ్యూనిస్టుల ఆధీనంలోకి వచ్చింది. రెండు సంవత్సరాల్లో దక్షిణ వియత్నాంలో ఎన్నికలు జరిపి రెండు ప్రాంతాల విలీనం జరపాలని దానిలో ఉంది. ఆ ఒప్పందం ప్రకారం ఎన్నికలు జరిగితే దక్షిణ వియత్నాంలో ఫ్రెంచి అనుకూల శక్తులు ఓడిపోవటం ఖాయంగా కనిపించింది. దాంతో ఆసియాలో కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టేందుకు అమెరికన్లు ఫ్రాన్స్ స్థానంలో ప్రవేశించి విలీనాన్ని అడ్డుకున్నారు. దక్షిణ వియత్నాంలోని దేశభక్తులు, కమ్యూనిస్టులు వియట్‌కాంగ్ పేరుతో ఒక దేశభక్త సంస్థను ఏర్పాటు చేసి అమెరికా, స్థానిక మిలిటరీ నుంచి విముక్తి కోసం పోరు ప్రారంభించారు. దానికి ఉత్తర వియత్నాం పూర్తి మద్దతు ఇచ్చింది. అది 1975 ఏప్రిల్ 30 వరకు సాగింది. అమెరికా దళాలు అక్కడి నుంచి పారిపోయాయి. దాడుల్లో 30 లక్షల మంది అమెరికా సైనికులు పాల్గొన్నారు. దాడుల్లో అక్కడికక్కడే లేదా గాయాలు తగిలి చనిపోయిన వారు గానీ 58,220 మంది. వీరుగాక దక్షిణ వియత్నాం కీలుబొమ్మ మిలిటరీ రెండు నుంచి రెండున్నర లక్షల మంది. మొత్తంగా మరణించిన వారు 3,33,620 నుంచి 3,92,364 మంది ఉంటారని లెక్క. ఈ కూటమికి చెందిన పదకొండు లక్షల మంది సైనికులు గాయపడ్డారని అంచనా. కమ్యూనిస్టు వియత్నాం మిలిటరీ, గెరిల్లాలుగానీ పదకొండు లక్షల మంది ప్రాణాలర్పించారు. అమెరికా దాని తొత్తుల దాడుల్లో ఇరవై లక్షల మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని అంచనా. దక్షిణ వియత్నాంలో అమెరికా జరుపుతున్న దాడులకు తోడుగా దక్షిణ కొరియా మూడు లక్షల 20వేల మంది సైనికులను అక్కడకు పంపింది. వారు అమెరికన్లతో కలసి లక్షల మందిని చంపారు. దాన్ని దక్షిణ కొరియా ప్రభుత్వం ఇంతవరకు అంగీకరించలేదు. ఈ దారుణం తరువాత మై లాయి అనే చోట అమెరికా మిలిటరీ ఇలాంటి ఊచకోతకే పాల్పడి పెద్ద సంఖ్యలో చంపింది. విమానాలు, మిలిటరీ శకటాలతో అమెరికా దాడి జరపగా గెరిల్లాలు భౌగోళిక ఆనుపానులు ఎరిగి ఉన్నందున తప్పించుకొని శత్రువులను దెబ్బతీశారు. వారికి తినేందుకు తిండి కూడా లేని స్థితిలో ఆహారాన్ని కూడా పరిమితంగా తీసుకొంటూ పోరు జరిపారు. అనేక రోజులు పస్తులు కూడా ఉన్నారు. సరైన పడకలు, నిదుర లేని రోజులు అనేకం. సొరంగాలు తవ్వి రక్షణ తీసుకోవటమే గాక అమెరికా మిలటరీ మీద దాడి చేసి అడవుల్లో కనిపించకుండా తప్పించుకొన్నారు.

# రసాభాస గా సర్వసభ్య సమావేశం

- రోడ్ల దుస్థితిపై సర్వసభ్య సమావేశంలో ఆగ్రహం
- గొంతు కలిపిన అధికార పార్టీ ప్రతినిధులు
- ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలంటూ ఏకగ్రీవ తీర్మానం
- విద్యుత్తు బిల్లులు చెల్లించమంటూ సర్పంచుల నిర్ణయం
- పలు అంశాలపై వాడి వేడిగా చర్చ
- ఆర్టీసీ అంశాన్ని జనరల్ బాడీ లో చేర్చాలని నిర్ణయం
- అంగన్వాడి కేంద్రాలను సూపర్వైజర్లు తెరిస్తే నిర్బంధిస్తామని హెచ్చరిక
- చర్చలు తీర్మానాలన్నీ కలెక్టర్ కు పంపిస్తానన్న ఎంపీడీవో

రాజాపేట, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): రాజపేట మండల పరిషత్ కార్యాలయంలోని బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశం పలు అంశాలపై వాడివేడిగా చర్చ జరగగా అధికార పార్టీ ప్రతినిధులు సైతం మద్దతు పలికారు, రోడ్ల దుస్థితి బ్రిడ్జిల నిర్మాణం, అంగన్వాడీ టీచర్ల హెల్పర్ల సమ్మె కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, సర్పంచ్ ల విద్యుత్ బిల్లులు కట్టబోమని, సదరన్ కోసం రిజిస్ట్రేషన్ల సంఖ్య పెంచడం, విషయాలపై సర్వసభ్య సమావేశం ఏకగ్రీవ తీర్మానం చేశారు. ముగింపు సందర్భంగా ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్ మాట్లాడుతూ తన అసహనాన్ని వ్యక్తం చేశారు. తీర్మానాలపై అధికారులు స్పందించడం లేదని దీంతో సమస్యలు పరిష్కారం కావడం లేదని, రోడ్ల పరిస్థితి బాగాలేదని, చెప్పడం వరకే సమావేశంలో జరుగుతుండగా అమలు చేయడం లేదని ఈ విషయాలన్నీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ప్రజాస్వామ్య బద్ధంగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీ మేరకు సమ్మె చేస్తున్న అంగన్వాడి టీచర్ల హెల్పర్ల సమ్మెను విచ్ఛిన్నం చేసే రెచ్చగొట్టే విధానాలను సూపర్వైజర్లు చేయొద్దని కేంద్రాల తాళాలు పగలగొట్టి సరుకులను పంపిణీ చేసేందుకు ప్రయత్నిస్తే వారిని నిర్బంధించనున్నట్లు రేణిగుంట సర్పంచి బూర్గు భాగ్యమ్మ నర్సిరెడ్డి, ఎంపీటీసీ బొద్దుల మౌనిక నగేష్, రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, రఘునాథపురం ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ లు తెలుపగా వారికి ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్ మద్దతు పలికారు. యాదగిరిగుట్ట– రాజాపేట రోడ్డు పొట్టిమర్రి, పారుపల్లి, బేగంపేట బ్రిడ్జిల నిర్మాణం ఇతర వాటిపై సమావేశంలోని సభ్యులందరూ తమ తమ బానిలో అసహనం వ్యక్తం చేశారు. ప్రతినెల సదరన్ క్యాంప్ కోసం మీసేవ ద్వారా చేస్తున్న దరఖాస్తుల సంఖ్యను పెంచాలని కూడా సమావేశం కోరింది. గ్రామపంచాయతీలకు వచ్చే విద్యుత్ బిల్లులు తలకు మించిన భారం అవుతున్నాయని చెల్లించబోమని సర్పంచులందరూ మూకుమ్మడిగా తెలిపారు. రఘునాథపురం మండలాన్ని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. రాజపేట మండల కేంద్రంలోని రోడ్డు పరిస్థితి అధ్వానంగా ప్రమాదకరంగా ఉందని, మురికి కాల్వలు కూడా ఇబ్బందికరంగా ఉన్నాయని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ విషయంపై వెంటనే స్పందించాలన్నారు. అంగన్వాడీల సమ్మె కారణంగా సెక్రెటరీలు ప్రజా ప్రతినిధులు సహకరించాలని మెటీరియల్ పంపిణీ చేయాలని సంబంధిత సూపర్వైజర్లు కోరగా సమావేశ సభ్యులు ఆక్షేపన చేసి ఆగ్రహించారు. వ్యవసాయ అధికారిని మాధవి మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ ఏడాది 2500 ఎకరాల సాగు విస్తీర్ణం తగ్గిందన్నారు. ఉద్యానవనాధికారి సైదులు మాట్లాడుతూ వివిధ రకాల పండ్ల తోటలకు ప్రభుత్వం చేయూతనిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యాధికారిని డాక్టర్ సుప్రియ మాట్లాడుతూ ఫీవర్ సర్వే జరుగుతుందని ప్రభుత్వ ఆసుపత్రిలో పలు రకాల టెస్టులను కూడా చేస్తున్నట్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో కంటే ఓపి సంఖ్య పెరిగిందని వివరించారు. ఈ విషయంపై సర్వసభ్య సమావేశ సభ్యులు డాక్టర్ సుప్రియ సిబ్బందిని అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ దూది వెంకటాపురం వద్ద కొత్త సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలను పంపినట్లు చెప్పారు. ఉపాధి హామీ ఈసీ కరుణాకర్ మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీన క్రీడాకాట్లను ఎమ్మెల్యే గొంగిడి సునీత చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు, 10 కోట్ల రూపాయల పనులకు ప్రతిపాదనలను పంపినట్లు చెప్పారు. తోటలను నాశనం చేస్తూ ప్రజలను







రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న కోతుల బెడద నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలని రేణిగుంట ఎంపీటీసీ బొద్దుల మౌనిక కోరారు. ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, సూపర్డెంట్ హరితాదేవి, పశువైద్యాధికారి చంద్రారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ పూర్ణచందర్, భగీరథ ఏఈ సుమిత్, ఏపీఎం నర్సింలు, సర్పంచులు గుంటి మధుసూదన్ రెడ్డి, వస్పరి ధనలక్ష్మి, మేకల మమత, కరుణాకర్ రెడ్డి, గాడి పల్లి శ్రవణ్, ఎర్ర స్వరూప, మెండు వెంకట్ రెడ్డి, ఇంజ నరసయ్య, ధర్మేందర్ సింగ్, ఎంపీటీసీలు బుడిగే రేణుక, బొద్దుల మౌనిక, లేగల శ్రీలత, రాపోలు కవిత, దాచేపల్లి రాజు, మేక సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మొదటిసారిగా సమావేశానికి వచ్చిన నూతనంగా నియమితులైన ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ ను శాలువాతో సత్కరించి అభినందించారు.

# లింగా నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**– జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మల్లిఖార్జున రావు హెచ్చరిక**



భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): లింగా నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని భువనగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మల్లిఖార్జున రావు హెచ్చరించారు. బుదవారం జిల్లా కార్యాలయంలో గర్భస్థ పూర్వ లింగా నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంలో భాగంగా జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శిశువును స్కానింగ్ పేరిట ఎవరైనా బ్రుణ హత్యలకు పాల్పడినా, లింగా నిర్ధారణ పరీక్షలు చేసిన, సంబంధిత స్కానింగ్ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. లింగా నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలలో వివిధ శాఖల సహకారంతో అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మొదటి కాన్పులో ఆడపిల్ల ఉండి రెండవ గర్భినితో ఉన్న వారిపై ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలతో నిఘా పెట్టమని ఆదేశించారు. కమిటీ






సభ్యులు మాట్లాడుతూ బృణ హత్యలు, ఆడపిల్ల ప్రాధాన్యత ఫ్లెక్సీలు, బ్రోచర్ లతో ఏర్పాటు చేసి అన్ని గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్ జ్యోతి గైనకాలజిస్టు, డాక్టర్ వినోద్, డిడి వెంకటేశ్వరరావు, డిపిఆర్వో , పిపీ సౌజన్య, ఎన్జీఓ లు, డాక్టర్ ప్రమీల, శివలింగం,డెమో మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టీకాల తో ఆరోగ్యం పదిలం



రాజోలి, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శిశువులకు వ్యాధినిరోధక టీకాలు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది బుధవారం మండల పరిధిలోని పెద్ద దన్ వాడ, మాన్ దొడ్డి, పెద్ద తాండ్ర పాడ్, రాజోలి ఏ, బి, సి సబ్ సెంటర్ లలో గర్భిణీ స్త్రీలకు



శిశువులకు వ్యాధినిరోధక టీకాలు వేశారని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాష్ చెప్పారు. ప్రతి బుధవారం సబ్ సెంటర్ లలోను, ప్రతి శనివారం సబ్ సెంటర్ క్రింద ఉన్న గ్రామాలలోను టీకాలు ఎ.ఎన్.ఎమ్ లు వేస్తారని తెలిపారు. టీకాల తోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఆయనచెప్పారు. ఈ కార్యక్రమంలో రంజిత్ కుమార్, ఏఎన్ఎమ్ లు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగానికి పెద్ద పీట - రైతు బాంధవుడు నరేంద్ర మోడీ

తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకొని వారు పడుతున్నటువంటి అష్ట కష్టాలను గుర్తించి నాడు కాయలాపడ్డ పరిశ్రమ ఏదైతే ఉందో వేల కోట్ల రూపాయలు ఇచ్చి రామగుండం ఎరువుల ఫ్యాక్టరనీ తెరిపించడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ ప్రజలు ఆదుకునేందుకు ఎయిమ్స్ 13,600 కోట్లు కేటాయించి బీబీనగర్ లో అభివృద్ధి పాటుపడుతున్నటువంటి ప్రాణదాత పేదల పెన్నిధి మన నరేంద్ర మోడీ. నిన్న 900 కోట్ల రూపాయలతో పాలమూరులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన నేడు హైదరాబాద్ టు సిద్దిపేట రైల్వే లైన్ జాతికి అంకితం రైతాంగానికి పసుపు బోర్డు ఏర్పాటు తెలంగాణ రైతుల కష్టాలను విద్యుత్ శక్తి లో ఇబ్బంది పడుతున్న రైతాంగానికి ఎన్ టి పి సి -1 వారి చేతుల మీదిగనే జాతికి అంకితం చేయడం జరిగింది. మన నేత



చిరిగే శ్రీనివాస్....
బిజెపి అసెంబ్లీ కన్వీనర్,
ఆలేరు నియోజకవర్గం.

ఇది తెలంగాణ రైతులకు పెద్ద పీట వేయడం జరిగింది. తెలంగాణలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు శ్రీకారం. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పూర్తి నిధులతో సికింద్రాబాద్ నుండి యాదాద్రి వరకు ఎంఎంటిఎస్ రైలు కూడా పూర్తి చేయడం కోసం కంకణం కట్టుకున్నాడు మన నరేంద్ర మోడీ కాబట్టి తెలంగాణ రైతులు కార్మిక మేధావి వర్గం తెలంగాణ ఆడబిడ్డలు ఆలోచించి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసినట్లయితే ఇక్కడ కూడా బిజెపి ప్రభుత్వం వస్తుంది అంటే రాష్ట్రంలో కేంద్రంలో ఒకే పార్టీ అధికారంలో ఉన్నట్లయితే అభివృద్ధి శరవేగంగా కొత్త పుంతలు తొక్కుతుంది అప్పుల పాలు చేసిన మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం కొరకు దోహదపడుతుంది. సదా భరతమాత సేవలో!!!

# ప్రభుత్వము పునరాలోచించాలి

**– జిల్లా నేత జయప్రకాశ్ విజ్ఞప్తి**



రాజోలి, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): మధ్యంతర భృతి ( ఐ ఆర్) పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము పునరా లోచించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి)జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ అన్నారు. ఐదు శాతం మధ్యంతర భృతిపై తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులందరూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు అని ఆయన వ్యాఖ్యానించారు. ఉద్యోగ సంఘాల నాయకులుతో చర్చలు జరిపి ఉద్యోగులకు అను కూలమైన మధ్యంతర భృతి ప్రకటించాలని ఆయన ప్రభుత్వము ను కోరారు.

# సిఐ సైదయ్య ను కలిసిన డాక్టర్ ఉక్కుల అశోక్




యాచారం, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): యాచారం పోలీసు స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదయ్య ను తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపి, పిఎమ్పి వైద్యుల సంఘము రాష్ట్ర అధ్యక్షులు ఉక్కుల అశోక్, చింతపల్లి మండల అధ్యక్షులు డాక్టర్ చిన్నోల రవికుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు సిఐతో పలు విషయాలపై చర్చించారు.

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**– సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రాంప్రసాద్**

ఆలేరు, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): రైతులు పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు బక్క రాంప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని రాఘవపురం గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశు వైద్య శిబిరాన్ని ఆయన ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారులు 60 పశువులకు గర్భకోసవ్యాధి చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు పండిత్ రెడ్డి, చంద్రారెడ్డి, శ్రీధర్, చైతన్య, నవీన్ రెడ్డి, పాల సంఘం చైర్మన్ కరికే మల్లేష్, పశుగ్రాంకాధికారి శ్రీనివాస్, గోపాల మిత్రులు కృష్ణ, శ్రీనివాస్, అధిక సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అల్పాహార పథకం పనుల ఏర్పాట్లు పరిశీలన

**- చేసిన అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి**





భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): పాఠశాలల విద్యార్థులకు ఉదయమే అల్పాహారం అందించేందుకు గాను ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి అల్పాహార పథకం రాష్ట్రమంతటా ఈనెల 6 న ప్రారంభిస్తున్నందున ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి బొమ్మలరామారం మండలం, మర్యాల జిల్లా పరిషత్ హైస్కూలులో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. వారి వెంట జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి, గ్రామ సర్పంచ్ దామోదర గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల జ్యోతి, మండల విద్యాధికారి కృష్ణ, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు. భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి వలిగొండ మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ముఖ్య మంత్రి అల్పాహార పథకం ఏర్పాట్లను జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు పరిశీలించారు. వారివెంట మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు భాస్కర్ ఉన్నారు. ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభ కార్యక్రమానికి కావలసిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని వారు ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

# నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వ విప్ కృషి


**- బిఆర్ఎస్ రైతు విభాగం అధ్యక్షులు శంకర్**



ఆలేరు, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తుందని బిఆర్ఎస్ రైతు విభాగం కొలనుపాక అధ్యక్షులు నిమ్మల శంకర్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ విప్ నాయకత్వంలో ఆలేరు నియోజకవర్గం రూపు రేఖలు మారాయి అన్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి కోట్ల నిధులు మంజూరు చేయించారన్నారు. నిరంతరం గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వ విప్ ను భారీ మెజార్టీతో గెలిపించు కోవాలని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి. సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# రుణమాఫీ అయిన ఖాతాల రెన్యువల్ ను త్వరగా పూర్తి చేయాలి

**ఏడిఏ వెంకటేశ్వరరావు**



ఆలేరు, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): రైతు రుణమాఫీ 2018 లో భాగంగా పంట రుణమాఫీ అయిన ఖాతాల రెన్యువల్ లను త్వరగా పూర్తి చేయాలని బ్యాంక్ అధికారులను ఏడిఏ వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం ఆలేరు మండలంలోని కొలనుపాక లో బ్యాంకు అధికారులతో సంప్రదింపులు చేశారు. సందర్భంగా ఆలేరు మండలంలో 2793 రైతుల లోన్ అకౌంట్లలో 14,68,34,922. రూపాయలను ప్రభుత్వం జమ చేయడం జరిగిందని ఇందులో ఇప్పటివరకు 1793 మంది రైతులు తమ ఖాతాలను రెన్యూవల్ చేసుకొని కొత్త పంట రుణాలను తీసుకున్నారు. మిగిలిన రైతులు కూడ బ్యాంక్ అధికారులను సంప్రదించి రెన్యూవల్ పూర్తిచేసుకొని కొత్త ఋణం తీసుకోవాలని ఏడీఏ వెంకటేశ్వం రావు అన్నారు. రుణమాఫీ పైనఎటువంటి సందేహాలు వున్న రైతులు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి తమ సందేహాలను చేసుకోగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ పద్మజ, ఏఈఓ, శివకుమార్, బ్యాంక్ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జన్మదిన సందర్భంగ విద్యార్థినీలకు ప్యాడ్లు పంపిణీ

**- మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి**

**- నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి**



వనపర్తి టౌన్, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాయకులు, ప్రజల మధ్యలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థినీలకు మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి ప్యాడ్లును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్ గౌడ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శులు ఆవుల రమేష్, పరంజ్యోతి, మండల యువజన సంఘం అధ్యక్షుడు రాము, బిఆర్ఎస్ నాయకులు నారాయణ దాస్ కిట్టు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి

**- ఆలేరు ఎంపిడివో కార్యాలయంలో సమావేశం**

**- హాజరైన అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి**





భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలుపరచాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి ఎంసిసి టీములకు సూచించారు. బుధవారం నాడు ఆలేరు ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలుపరిచే ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, సర్వైవల్ స్టాటిస్టికల్ టీమ్, వీడియో సర్వైవల్ టీమ్, వీడియో వీవింగ్ టీములకు సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవర్తనా నియమావళిపై పూర్తి అవగాహనతో ఎన్నికల విధులను నిర్వర్తించాలని, ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడానికి కృషి చేయాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఎవరూ అతి క్రమించకుండా చూడాలని, ఎన్నికల కోడ్ అమలులోనికి వచ్చిన క్షణం నుండే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోనికి వస్తుందని, అందుకు గాను ఎన్నికల నిబంధనలను పాటించే విధానంపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన మొదటి రోజు నుండే వంద శాతం పనులు మొదలుపెట్టేలా సిద్ధం కావాలని, ఎన్నికల రిపోర్టులు సకాలంలో సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఏసిపి శివరామిరెడ్డి, ఆలేరు తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.



# భువనగిరి జిల్లా ఓటర్ల జాబితా ప్రకటించిన జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి

**- భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలలో మండలాల వారీగా జాబితా రెడీ**



భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): జిల్లాలోని ఆలేరు, భువనగిరి రెండు నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 4 లక్షల 39 వేల 100 మంది ఓటర్లు ఉన్నారని జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నాడు ఆయన ఓటరు తుది జాబితాను విడుదల చేస్తూ, జిల్లాలోని రెండు నియోజక వర్గాలకు సంబంధించి మొత్తం 4,39,100 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి 1,05,404 మంది పురుషులు, 1,05,958 మంది స్త్రీలు కలిపి మొత్తం 2,11,362 మంది ఓటర్లు ఉన్నారని, ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 1,14,388 మంది పురుషులు, 1,13,332 మంది స్త్రీలు, 18 మంది థర్డ్ జెండర్స్ కలిపి మొత్తం 2,27,738 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వీరిలో 18 నుండి 19 సంవత్సరముల వయస్సు గల ఓటర్లు భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి 7338, ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి 7077 మంది కలిపి మొత్తం 14,415 మంది ఉన్నారని తెలిపారు. 80 సంవత్సరములు పైనబడిన ఓటర్లు భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి 3208 మంది, ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 3870 మంది కలిపి మొత్తం 7078 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. దివ్యాంగులకు సంబంధించి భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి 5346 మంది ఓటర్లు, ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 5707 మంది కలిపి మొత్తం 11,053 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. థర్డ్ జెండర్స్ ఓటర్లు ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి 18 మంది ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఇవిఎం, వివిప్యాట్, మొబైల్ వాహనాల ద్వారా 406 ప్రాంతాలలో ఓటు వేసే విధానంపై ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. రెండవ ఓటరు సవరణ ముసాయిదా జాబితా 21-8-2023 నుండి రెండవ ఓటరు సవరణ తుది జాబితా తేది. 04-10-2023 నాటికి మొత్తం 11,629 మంది ఓటర్లు పెరిగారని, వీరిలో భువవనగిరి నియోజకవర్గానికి సంబంధించి 1663 మంది పురుషులు, 2866 మంది స్త్రీలు కలిపి మొత్తం 4529 మంది ఓటర్లు పెరిగారని, ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 3052 మంది పురుషులు, 4038 మంది స్త్రీలు, 10 మంది థర్డ్ జెండర్స్ కలిపి మొత్తం 7100 ఓటర్లు పెరిగారని, మొత్తం 2.65 శాతం పెరిగారని తెలిపారు.

# పార్టీ ప్రతినిధులతో సమావేశం

**- కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ లో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్ రావు**





భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు కాన్ఫరెన్స్ హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై తుది ఓటరు జాబితాను వారికి ప్రదర్శించారు. జిల్లాలోని రెండు నియోజక వర్గాలకు సంబంధించి మొత్తం 4,39,100 మంది ఓటర్లు ఉన్నారని, రెండవ సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం 2.65 శాతం ఓటర్లు పెరిగారని తెలిపారు. సమావేశంలో ఇండియన్ కాంగ్రెస్ పార్టీ నుండి కూర వెంకటేశ్, సయ్యద్ ముల్తానిషా, భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎ.కిరణ్ కుమార్, జిట్టా వేణుగోపాలరెడ్డి, బహుజన సమాజ్ పార్టీ నుండి బట్టు రామచంద్రయ్య, భారతీయ జనతా పార్టీ నుండి నర్లా నర్సింగ్ రావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**- పాల్గొన్న వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్**





భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): జిల్లాలోని రామన్నపేట మండలంలో 2022-23 సంవత్సర 15వ ఆర్థిక సంఘం (ఎంపీటీసీ నిధులనుండి) రామన్నపేట మండలంలోని నీర్నేముల, ఇంద్రపాలనగరం గ్రామాలలో నిర్మించే అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మండల వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్ నీర్నేముల గ్రామ సర్పంచ్ ముత్యాల సుజాత రవి, ఇంద్రపాలనగరం ఎంపిటిసి సభ్యురాలు పూస బాలమణి బాలనర్సింహా లతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీవాసులు వర్షాల కారణంగా పడుతున్న ఇబ్బందుల నుండి మురుగు నీటి వ్యవస్థను మెరుగు పరిచేందుకు, శాశ్వత పరిష్కారంలో భాగంగా డ్రైనేజీ నిర్మాణాలు దోహద పడతాయని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గర్దాసు సురేష్, కాటెపల్లి యాదయ్య, పంచాయతి కార్యదర్శులు ఎదుగాని ఉపేందర్, రసూల్ ఆయా గ్రామాల వార్డు సభ్యులు చల్లమల్ల గోవర్ధన్, వడ్డేబోయిన సుగునమ్మ, నాగటి మహేష్, నోముల ప్రవీణ్, సుర్వి సతీష్, ఏర్వ శేఖర్, పెద్దగొని వెంకటేశం, ఆవుల పర్వతాలు, నేమనంది లింగయ్య, పలుగుల మల్లేష్, పబ్బు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు గ్రామ సర్పంచ్ మంగా శ్రీనివాస్ ఆర్థిక సహాయం



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 04 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల్ మండలం, బండలేమూర్ గ్రామానికి అనుసంధానమైన ఎస్సీ కాలనీకి చెందిన జోగు వీరమ్మ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి యొక్క అంత్యక్రియల కోసం రూ.5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్, మాజీ వార్డు నెంబర్ జోగురాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ డైరెక్టర్ నాతి చంద్రయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎర్ర హనుమంతు, ఎస్సీ సెల్ కాంగ్రెస్ నాయకుడు నోముల జగన్, ఆంగోత్ రమేష్, పాతులోత్ మోహన్, జోగు రమేష్ మహారాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిఆర్ఎస్ కి షాక్



నేరేడుచర్ల టౌన్, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): ఎన్నికలు సమీపిస్తున్న వేళ లో బిఆర్ఎస్ పార్టీ కి గట్టి దెబ్బ తగిలిందని, నేరేడుచర్ల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతా రెడ్డి తన 13వ వార్డు కౌన్సిలర్ పదవికి, రాజీనామా చేస్తూ బుధవారం నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డికి రాజీనామా పత్రం అందజేశారు. అనంతరం పట్టణ బిఆర్ఎస్ పదవికి కూడా రాజీనామా చేస్తూ పట్టణ ప్రధాన కార్యదర్శికి. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడికి రాజీనామా పత్రాన్ని పంపించినట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు. బిజెపిలో చేరుతున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ద్వారా వచ్చిన పదవులకు రాజీనామా చేసినట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.

# బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గొంగిడి



రాజాపేట, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల అభ్యున్నతి సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తూ వారికి మరింత గౌరవం ఇనుమడించేలా అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, గతంలో ఏ ప్రభుత్వము చేయని విధంగా మహిళా సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం రాజాపేట లో బతుకమ్మ చీరల ను ఆవిష్కరించి ప్రారంచారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి ఆమె మాట్లాడారు. గృహ లక్ష్మి లబ్దిదారులకు 323 మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో ఎంపీపీ గోపగాని బలమని యదగిరిగౌడ్, జెడ్పీటీసీ చామకుర గోపాల్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, సింగిల్ విండో చైర్మన్ చింతలపురి భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, ఎంపిడిఓ జ్ఞాన ప్రకాశరావు, ఎంపిఓ దినకర్, పంచాయతి కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# సదరన్ సర్టిఫికెట్ల కోసం తిప్పలు

**- బొద్దుల నగేష్**



రాజాపేట, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): సదరన్ సర్టిఫికెట్లు తీసుకునేందుకు వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొద్దుల నగేష్ అన్నారు. బుధవారం రాజపేటలో విలేకరులతో మాట్లాడుతూ లోకో మోటర్ వినికిడి శక్తి మెంటల్ ఇల్ నెస్ కంటి చూపు సమస్య, వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్న వికలాంగులు ప్రభుత్వం అందించే పెన్షన్ తీసుకునేందుకు వారికి ప్రభుత్వం ఇచ్చే సదరన్ సర్టిఫికెట్ కావలసి ఉంటుంది ఈ సర్టిఫికెట్ తీసుకోవడానికి ప్రతి నెల ఒకటో తేదీన మీ సేవలో అప్లికేషన్స్ తీసుకుంటున్నారు. కానీ ఆ అప్లికేషన్లు జిల్లా మొత్తానికి కలిపి పరిమిత సంఖ్యలో 125 ఉండటం వల్ల ఒక్కో మీసేవలో ఒకటి లేదా రెండు అప్లికేషన్ల కు మించి స్లాట్ బుక్ కావడం లేదని ప్రస్తుతం రెన్యువల్ సదరం సర్టిఫికెట్లు తీసుకోవడానికి కూడా చాలా ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఒక్కొక్క క్యాంపులో ఒక్కో వ్యాధికి పది అప్లికేషన్లు మొత్తం 50మాత్రమే ఇస్తున్నారు. దీని ద్వారా వ్యాధిగ్రస్తులు వారు ఎంతో వ్యయ ప్రయోసాలకు ఇబ్బందులకు ఓర్చి మీసేవ సెంటర్లకు వెళ్లిన స్లాట్లు బుక్ అవ్వక చాలా ఇబ్బంది పడవలసి వస్తున్నదని తెలిపారు. దివ్యాంగులను ఈ రకంగా ఇబ్బంది పెట్టడం దారుణమైన చర్య కాబట్టి ప్రభుత్వం సంబంధిత ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ బొద్దుల నగేష్ కుమార్ కోరారు.

# గృహాలక్ష్మి పేదలకు వరం

**- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత**







రాజాపేట, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం పేదలకు వరం లాంటిదని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాజాపేట మండలంలో గృహ లక్ష్మి మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని తెలిపారు. మండలంలో 323 మందికి లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని మిగతా వారికి అందరికీ ఇస్తామని తెలియ జేశారు. ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, పెన్షన్లు, గృలక్ష్మి, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్టు, 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయంలో పార్టీ కార్యకర్తలకే మూడు రంగులు వేసిన వారికి బిల్లు ఇచ్చారని, పదిమందికిమంజూరు చేసి ఇద్దరికీ ఇచ్చి మిగతా 8 మంది వి కాంగ్రెస్ పార్టీ లీడర్ జేబులోనికి వెళ్లేవని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, ఎంపీపీ బాలమణి, ఎంపిటిసి చామకూర గోపాల్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, అర్కల దాల్ రెడ్డి, గొల్లపల్లి రామిరెడ్డి, జాల మధుసూదన్ రెడ్డి, గోపిరెడ్డి, స్వరూప, ఎంపీటీసీ కవిత, కరుణాకర్ రెడ్డి, బూర్గు భాగ్యమ్మ, పరిమళ, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్ సహస్కరించిన మండల అధికారులు ప్రజాప్రతినిధులు






ముదిగొండ, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): ఎయిడ్ యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ & కైలాసత్య ది చిల్డ్రన్స్ ఫౌండేషన్ ప్రజ్వల యువజన సంఘం ఆధ్వర్యంలో ముదిగొండ మండలంలో బాల్య వివాహాలు లేని గ్రామాలుగా గ్రామాలో వివిధ రకాల అవగాహన సదస్సులు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా మండల ప్రజా ప్రతినిధులు ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మండల రైతు కన్వీనర్ పోట్ల వెంకట ప్రసాద్, వాచేపల్లి లక్ష్మారెడ్డి, అధికారులు తహశీల్దార్ ఎం.రామారావు, ఎంపీడీఓ అశోక్ కుమార్, ఎస్ఐ నరేష్, డిప్యూటీ తహశీల్దార్ కరుణాకర్, ఏపిఓ సూర్య నారాయణ, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, కౌన్సిలర్ రాజేష్, మండల కమ్యూనిటీ సోషల్ మబ్బులైజర్ చింతమాల పాపయ్య, ప్రజ్వల యువజన సంఘం వాలంటీర్స్ సిహెచ్.వంశీ, ఏ.హరీష్, వివిధ గ్రామ పంచాయతీల సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ ఆధ్వర్యంలో బహుజన గర్జన సభ

**- నాతో అనవసరంగా తలగోక్కోవద్దని హెచ్చరించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**



కరీంనగర్, అక్టోబర్ 04 (తీన్మార్ న్యూస్): దశాబ్దాల కాలం పాటు ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ఇప్పుడు ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో బీఎస్పీ ఆధ్వర్యంలో బహుజన గర్జన సభ నిర్వహించారు. ఈ సభలో ముఖ్యతిధిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. సామాన్యులపై పోలీసు కేసులు పెట్టడంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సిద్ధహస్తుడని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. బహుజన రాజ్యాధికారం వచ్చిన తర్వాత కౌశిక్ రెడ్డి, కేటీఆర్ లను కరీంనగర్ జైల్లో పెడుతామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో అసమ్మతి రాగం మొదలైందని ఆ నాయకులను కాపాడుకోవడానికి పదవులను ఎరవేస్తోందని ఎద్దేవా చేశారు. తాను 26 సంవత్సరాలు ఎస్పీగా పని చేశానని వేలాది మందికి విముక్తి కల్పించిన చరిత్ర తనదన్నారు.
తనతో అనవసరంగా తలగోక్కోవద్దని హెచ్చరించారు. హుజురాబాద్ బీఎస్పీ ఇంచార్జ్ గా వాసాల రామస్వామిని నియమిస్తున్నట్లు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. రామస్వామి ఇక్కడి నుండి జెడ్పీటీసీగా పోటి చేయబోతున్నాడని చెప్పారు.

# జగన్ నియంత విధానాలను విడనాడాలి

**- చంద్రబాబు విడుదల కోసం టీడీపీ దొండపాడులో దీక్ష**

**- టిడిపి నల్లగొండ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ మండవ వెంకటేశ్వర్లు గౌడ్**





సూర్యాపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన నియంత విధానాలను మార్చుకోవాలని తెలుగుదేశం పార్టీ నల్గొండ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి, హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ హెచ్చరించారు. మంగళవారం చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో చేపట్టిన నిరాహార దీక్ష లో పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు నాయుడు పై కక్ష సాధింపులో భాగంగా అక్రమ అరెస్టు చేయించడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబును అరెస్టు చేయిస్తే తనకు అడ్డు ఉండదనే నెపంతో కుట్రచేస్తున్నాడన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని జగన్ రౌడీ ఇజం నియంత విధానాలు ఎల్లా కాలం పని చేయవనే విషయం గుర్తుంచుకోవాలన్నారు.
చంద్రబాబు నాయుడు ను అక్రమ అరెస్టు చేయించి, తెలుగు ప్రజల దృష్టిలో జగన్ దోషిగా ఉన్నాడని అన్నారు. జగన్ చర్యలను ఖండిస్తూ ప్రజాస్వామ్య, ప్రజాతంత్ర వాదులు ఏకం కావాలని, అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి పంట చిన కోటి రెడ్డి, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి, చింతలపాలెం మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మేకల రామారావు యాదవ్, పుట్టా నరసింహారావు చౌదరి, దొండపాడు గ్రామ శాఖ అధ్యక్షులు పుట్టా పుల్లయ్య చౌదరి, సీనియర్ పార్టీ నాయకులు పల్నేటి రాంబాబు చౌదరి, సీనియర్ పార్టీ నాయకులు మంద మట్టయ్య, రైతు సంఘం సీనియర్ నాయకులు చిట్టెం శెట్టి నాగేశ్వరరావు, రెబ్బ వెంకటేశ్వర్లు, అన్నపురెడ్డి సుబ్బారెడ్డి, దొంగల శ్రీను, తెలుగు యువత పార్లమెంటు నాయకులు బానోతు వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి బొంత రాజు, చల్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి కోర్టు జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన రాజాపేట బండారి శ్రీలత



రాజాపేట, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): రాజాపేటకు చెందిన ఆకిరెడ్డి రమేష్ సరళ పెద్ద కుమారుడు ఆకిరెడ్డి బాలరాజు భార్య బండారి శ్రీలత బుధవారం వనపర్తి కోర్టు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ జడ్జిగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని ఉన్నతాధికారులు, అధికారులు, న్యాయవాదులు, ముఖ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొని అభినందనలు తెలిపి సత్కరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీలత ఈ సందర్భంగా మాట్లాడారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



రాజాపేట, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, సోమారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మ్యాదరి సత్యనారాయణ మరణించగా తోటి స్నేహితుడు తమతో లేడని లోటు మరిచిపోలేక పోతున్నామంటూ వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.24,500/- రూపాయల నగదును ఆర్థిక సహాయంగా వారి కుటుంబానికి 2003-2004 పదవ తరగతి స్నేహితులు కలసి అందజేశారు. ఈ కార్యక్రమంలో సోమారం, బొందుగుల, గోధుమకుంట మిత్రులు, కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# గర్భవతిని చూడకుండా..... కూతురును కొట్టించిన తల్లి

**- ప్రేమ వివాహమే కారణం**

**- చంపేస్తామని బెదిరించి.... చిత్ర హింసలు పెట్టిన తల్లి**

**- తప్పించుకుని స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు**

**- కేసు నమోదు చేసిన పోలీసులు**



చిట్యాల, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్): కూతురు గర్భవతి అని కూడా చూడకుండా, వేరే మనుషులతో కొట్టించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్ళితే, అమరోజు భాను భర్త స్వామి, వయస్సు 19 సంవత్సారాలు, కులం రజక, వృత్తి గృహిణి, అప్పాజీ పేట గ్రామం,నల్గొండ మండలం, అను ఆమె గతకొంత కాలంగా అప్పాజీపేట కు చెందిన అమరోజు స్వామి అనే వ్యక్తిని ప్రేమించి, 14 జూన్ 2023 న చెర్వుగట్టు గుడిలో పెళ్లి చేసుకున్నారు. ఈ ప్రేమ వివాహం పెళ్లి తన తల్లి అయిన సునందకి ఇష్టం లేకపోవటంతో మంగళవారం ఉదయం 11 గంటల సమయానికి చిన్న కాపర్తి గ్రామానికి చెందిన రుద్రరాపు బిక్షం, కోనేటి రాములు, రూపని ఇద్దయ్య, మామిళ్ల వెంకటయ్య, వీరమల్లా చంద్రయ్య లను కారు లో అప్పాజీపేట కు తీసుకొని వచ్చి తన జుట్టు పట్టుకొని చేతులతో బాగా కొట్టి కనీసం గర్భవతి అని కూడా చూడకుండా కాళ్లతో తన్ని నానా బూతు మాటలు తిడుతూ కారు లోనికి నెట్టివేసి తన చేతులను చున్నీ తో కట్టేసి బలవంతంగా అక్కడి నుంచి అదే కారు లో చిన్నకాపర్తి గ్రామనికి తీసుకొని వచ్చి అక్కడ మా అద్దె రూములో నన్ను భందించి గొలుసుల తో కిటికీ కి కట్టేసి మెడలో ఉన్న పూస్తేల తాడు, కాళ్ళకు ఉన్న మెట్టెలు తీసేసి, నానా బూతు మాటలు తిట్టి, మేము చెప్పినట్టు వినకపోతే నిన్ను నీ భర్తను చంపేస్తామని, వాడు బతకాలంటే మేము చెప్పినట్టు వినాలని, వాడిని వదిలేసి ఇంకో పెళ్లి చేసుకోవాలని, లేదంటే నిన్ను చంపేస్తాం అని బెదిరించరని, వారిని నుండి తప్పించుకొని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ ఈ.రవి తెలిపారు.

# నిరుపయోగంగా గోదావరి నీటి పథకం



మందమర్రి :కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి పనులు చేపడితే ఎప్పటికి పూర్తవుతుందో తెలియని అయోమయ పరిస్థితి. ఉన్న నీటి పథకాన్ని సద్వినియోగం చేసుకోకుండా.. నూతనంగా ఏర్పాటు చేసిన మరో నీటి పథకంపైనే ఆధారపడడంతో భవిష్యత్తులో మందమర్రి పట్టణ ప్రజలు తాగునీటి కష్టాలు ఎదుర్కొనే అవకాశం ఉంది.మందమర్రి, బెల్లంపల్లి పుర ప్రజలకు తాగునీరు సరఫరా చేసేందుకు 2004 సంవత్సరంలో రూ.23 కోట్ల హడ్కో నిధులతో గోదావరి నీటి పథకం పనులు ప్రారంభించారు. హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామ శివారులోని పంప్హౌజ్ నుంచి మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో సంపు వరకు ప్రధాన పైప్లైన్ నిర్మించారు. ముల్కల్ల పంప్హౌజ్లో 50 హెచ్పీ రెండు విద్యుత్తు మోటార్ల ద్వారా మందమర్రిలోని రెండు సంపులోనికి సరఫరా చేస్తారు. అక్కడి నుంచి స్థానిక యాపల్, సినిమాహాల్ ఏరియాలోని ఓవర్హెడ్ ట్యాంకులోకి పంపిస్తారు. అక్కడి నుంచి నివాసాల్లోని నల్లా కనెక్షన్ల ద్వారా ప్రజలకు తాగునీటిని సరఫరా చేశారు. ముల్కల్ల గోదావరి ఒడ్డున నిర్మించిన పంప్హౌజ్లోకి రెండేళ్ల క్రితం వరద నీరు చేరడంతో విద్యుత్తు మోటార్లు, ట్రాన్స్ఫార్మర్లు చెడిపోయాయి. వీటికి మరమ్మతులు చేపట్టాలంటే సుమారు రూ.30-40 లక్షలు కావాలి. పురపాలికలో నిధులు లేక మరమ్మతులు చేయలేదు. దీనికి తోడు నాలుగు వరుసల రహదారి విస్తరణ పనుల్లో గోదావరి నీటి పైపులు తొలగించి కొత్తవి ఏర్పాటు చేశారు. కానీ బొక్కలగుట్ట వాగు వద్ద, మందమర్రి పట్టణంలోని దేవాపూర్ రైల్వేట్రాక్ వద్ద ఇంటర్ లింక్ పనులు చేపట్టడంలో జాప్యమవుతోంది. దీంతో ఈ పథకం రెండేళ్లుగా నిరుపయోగంగా మారింది. మిషన్ భగీరథ పథకంలో భాగంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మంచిర్యాల మీదుగా మందమర్రి వరకు పైప్లైన్ ఇటీవల నిర్మించారు. ఈ పథకం ద్వారా ప్రస్తుతం పట్టణంలోని వార్డులకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. నాణ్యత లోపమా లేక ఇతర కారణమో కాని తరచూ పైప్లైన్లలో లీకేజీలు తలెత్తుతున్నాయి. దీంతో 3-20 రోజుల వరకు నీటి సరఫరా నిలిచిపోయిన సంఘటనలు ఉన్నాయి. ప్రజలు తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం వెళ్లి తెచ్చుకుంటూ ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంది. ప్రస్తుతం గోదావరి పంప్హౌజ్ వద్ద మోటార్లు, ఇతర యంత్రాలు మరమ్మతులు చేపట్టాలంటే సుమారు రూ.40 లక్షలు అవుతుందని పుర ఇంజినీర్ అచ్యుత్తు తెలిపారు. ఏజెన్సీ వివాదం కారణంగా ఎన్నికలు లేక మందమర్రి పురపాలికలో నిధుల కొరత ఉంది. అందుకే అమృత్2.0కు ఈ పథకాన్ని అనుసంధానం చేశాం.

# ఇండ్లు లేని కల నెరవేరిన వేళ లబ్ధిదారులు డబుల్ ఆనందం

- ప్రతి పేదల కుటుంబంలో ఒకరు ఎమ్మెల్యే ఆల
- రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఎమ్మెల్యే ఆలను గెలిపించుకోండి
- కొత్తకోట సభలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలపై హరీష్ రావు ఫైర్
- కాంగ్రెస్ మూడు గంటలు కరెంటు బీఆర్ఎస్ ప్రభుత్వం 24 కరెంటు
- త్వరలో కాంగ్రెస్ కు దిమ్మతిరిగే మేనిఫెస్టో
- బీజేపీ రాష్ట్రంలో జాకి పెట్టిన లేవదు
- సంక్షేమానికి కొత్త నిర్వచనం బీఆర్ఎస్ ప్రభుత్వం
- దేవరకద్ర ప్రజలంతా బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ,ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు







దేవరకద్ర ప్రతినిధి, అక్టోబర్ 04(తీన్మార్ న్యూస్):పేదలు గౌరవంగా జీవించేందుకు సీఎం కెసిఆర్ పైసా ఖర్చు లేకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి నిరుపేదలను కొత్తింట్లోకి తోలడం సంతోషంగా ఉందని, లబ్ధిదారులు డబుల్ ఆనందంతో ఉన్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ మేరకు వనపర్తి జిల్లా, దేవరకద్ర నియోజకవర్గం, మదనాపురం మండల కేంద్రంలో నిర్మించిన 136 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ,ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు కు పెద్ద ఎత్తున మహిళలు బోనాలతో, బతుకమ్మలతో స్వాగతం పలికారు. మంత్రి హరీష్ రావు పాటు ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చెర్మెన్ ఎర్రోళ్ల శ్రీను పాల్గొన్నారు. అనంతరం కొత్తకోట లో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు,రాష్ట్ర కార్పొరేషన్ చెర్మెన్ ఎర్రోళ్ల శ్రీను, వేద రజిని సాయిచంద్, కొత్తకోట లో కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు పంపిణీ, కొత్తకోట లో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన మరియు కొత్తకోట మున్సిపల్ పరిధిలో 10 కోట్ల తో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చెర్మెన్ ఎర్రోళ్ల శ్రీను, వేద రజిని సాయిచంద్, కొత్తకోట మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కి చెందిన 8 వ వార్డు కౌన్సిలర్ నాగన్న, మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. మదనాపురం మండల కేంద్రం నుండి కొత్తకోట బారి బహిరంగ సభ వరకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి నేతృత్వంలో దేవరకద్ర నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులు నిర్వహించిన బారి ర్యాలీ లో పాల్గొన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ,ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర, రాష్ట్ర కార్పొరేషన్ చెర్మెన్ ఎర్రోళ్ల శ్రీను, వేద రజిని సాయిచంద్, ఈ సందర్భంగా హరీష్ రావు



మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక చేపట్టిన సంక్షేమ పథకాలు, విద్య, వైద్యం, సాగునీటి, తాగునీరు అనేక సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎప్పుడు ధర్నాలు చేస్తాయని ప్రజలకోసం పని చేయవని విమర్శించి ప్రతిపక్షాలపై ఫైర్ అయ్యారు. బీజేపీ నేతలకు మాటలెక్కువ, చేతలు తక్కువన్నారు. మాటలు కోటలు దాటుతాయి, చేతలు మాత్రం పకోడిలా ఉంటాయని ఎద్దేవా చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌లో ఎక్కడైనా డబుల్ బెడ్ రూమ్‌లు ఇచ్చారా అని ప్రశ్నించారు. పేదల కోసం పనిచేసే ప్రభుత్వం టీఆర్ఎస్ అని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అంటే కాగితాల్లో ఇండ్లు.. చేతుల్లో బిల్లులు అని విమర్శించారు. సంక్షేమానికి కొత్త నిర్వచనం టీఆర్ఎస్ ప్రభుత్వమని, తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. ఇల్లు కట్టి చూడు పెళ్లి చేసి చూడు అనే సామెత ఊరికే రాలేదని, ఎంతో కష్టం, ప్రయాస పడితే తప్ప ఇల్లు కట్టలేమన్నారు. అలాంటి ఒక రూపాయి ఖర్చు కాకుండా, చెమట చుక్క చిందించకుండా మీకు అన్ని సౌకర్యాలతో ఇల్లు కట్టి ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం అని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బోరు బావుల వద్ద మీటర్లు పెట్టేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణపై ఒత్తిడి తెచ్చిందని గుర్తు చేశారు. తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు మీటర్ పెట్టేది లేదని సీఎం కేసీఆర్ తేల్చి చెప్పినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పాలనలో నీళ్లు, కరెంటు కష్టాలు పెద్ద ఎత్తున ఉండేవని చెప్పారు.కానీ ఇప్పుడు ఇంటింటికీ మిషన్ భగీరథ నీళ్ల పంటభూ ములకు సాగు నీటితో పాటు రైతులకు 24 గంటల పాటు ఉచిత కరెంట్ అందజేస్తున్నామన్నారు. రైతులను ప్రేమించే నాయకుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరేనని మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మత్స్య సొసైటీలకు ఆర్థిక దన్ను

పెద్దపల్లి, : కుల వృత్తులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ముం దుకు సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం, గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించి మత్స్యకారుల బతుకుల్లో వెలుగులు నింపేందుకు సిద్ధమైంది. మంథని మత్స్య సహకార సంఘంలో 2016 కు ముందు 155 మంది సభ్యులు మాత్రమే ఉండేవారు. సభ్యత్వం దక్కాలంటే చెరువు విస్తీర్ణంలో హెక్టార్‌కు ఒకరి చొప్పున మాత్రమే మెంబర్ షిప్ ఇవ్వాలనే నిబంధన ఉండేది. దీంతో సభ్యుల సంఖ్య పరిమితంగానే ఉండేది. ఇక కొత్తవారు చేరాలంటే సభ్యుల్లో ఎవరైనా మరణిస్తే మాత్రమే అవకాశం వచ్చేది. ఈ క్రమంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ సర్కారు ఈ నిబంధనను సడలించింది. హెక్టార్‌కు ఒకరు కాదని, ఎకరానికి ఒకరి చొప్పున సభ్య త్వం ఉండాలనే నిబంధన విధించింది. దీంతో సభ్యుల సంఖ్య ఒకటిన్నర రెట్లు పెరిగింది. ఇలా మత్స్యకారులందరికీ ప్రయోజనం కలిగింది. అప్పటి సమైక్య ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఒకప్పు డు ఓ వెలుగు వెలిగిన చెరువులన్నీ వట్టిపోయా యి. కింద ఆయకట్టుకు నీరందించక లేక.. మత్స్యకారులకు ఉపాధిలేక అధ్వానంగా ఉండేవి. ఫలితంగా ఏటా సీజన్‌లో మత్స్యకారులు చేప పి ల్లలు పోసుకున్నా చెరువులో పూడికతో చేప పిల్లల సైజు పెరిగేది కాదు. తక్కువ కాలం మాత్రమే నీళ్లు నిలిచే సామర్థ్యం ఉండడం వల్ల ఎండకు చనిపోయేవి. దీంతో చేప పిల్లలు పెరగకముందే పట్టుకోవాల్సిన పరిస్థితి ఉండేది. అయితే మిషన్ కాకతీయతో చెరువులు, కుంటలన్నీ ఆధునీకరించడం తో చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం పెరిగింది. చేప పిల్లలు భారీగా పెరుగుతున్నాయి. ఏడాదికి 200-500 గ్రాముల దాకా పెరిగే చేప పిల్లలు ఇప్పుడు ఏడాదికి కిలోకు పైగా పెరుగుతున్నాయి. మంథని సొసైటీ పరిధిలో రెడ్డి చెరువు, శిలసముద్రం, అయ్యగారి చెరువు,



బన్నెచెరువులు ఉండగా 230మంది సభ్యులు ఉన్నారు. గతంలో ఈ నాలుగు చెరువుల్లో చేపలు పట్టడం ద్వారా వచ్చే ఆదాయం రూ.3లక్షలు దాటేది కాదు. కానీ, ఇప్పుడు ప్రతి వేసవి సీజన్‌లో రూ.20 లక్షల దాకా ఆదాయం లభిస్తున్నది. ఇంకా మత్స్య కారులకు అండగా నిలిచేందుకు సమీకృత మత్స్య అభివృద్ధి పథకం (ఐఎఫ్‌డీఎస్) పథకం కింద 75 శాతం సబ్సిడీపై వలలు, మార్కెటింగ్ కోసం మోపెడ్లు, ఆటో ట్రాలీలు అందిస్తున్నది. మత్స్యకారులు, సహకార సంఘాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం బాగున్నది. గతంతో పోల్చితే ఎక్కువ ఆదాయాన్ని పొందుతున్నాం. ఉచిత చేప పిల్లలతో పాటుగా ఎక్సెల్ వాహనాలు, ట్రాలీ ఆటోలు ఇవ్వడం వల్ల వ్యాపారంపై చాలా మంది దృష్టి పెట్టా రు. ప్రతి రోజు చేపల వ్యాపారం చేస్తున్నారు. చేప పిల్లలను సకాలంలో ప్రభుత్వం పంపిణీ చేస్తే ఇంకా మేలు కలుగుతుంది. ప్రతి సీజన్‌లో మేం చేప లు పట్టడం ద్వారా ఒక్కొక్కరికి దాదాపుగా రూ.1400 మాత్రమే వచ్చేది. చేపలు పెరగకపోయేది. పావుకిలో దాటక పోయేది.

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

నార్కట్‌పల్లి, : మండలంలోని అమ్మనబోలు-పొడిచేడు గ్రామాల మధ్య ఉన్న మూసీ వాగు నుంచి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని అమ్మనబోలు గ్రామస్థులు డిమాండ్ చేశారు. అమ్మనబోలులో ఎడ్లబండ్లను రోడ్డుకు అడ్డంగా నిలిపిన గ్రామస్థులు సుమారు రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. దీంతో ఇరువైపులా వాహనాలు నిలిచాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, మూసీ వాగునుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం



వ్యక్తం చేశారు. ఇసుక మాఫియా మామూళ్లకు అలవాటుపడి చూసీచూడన ట్లు వదిలేస్తున్నారని ఆరోపించారు. సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు సైతం పట్టించుకోవడం లేదన్నారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన సర్పంచ్ భర్త బద్దం రాంరెడ్డి ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడారు. ఇసుక అక్రమ రవాణాపై అంతా కలిసి పోలీసులకు ఫిర్యాదు చేద్దామని సముదాయించారు. విషయం తెలిసిన పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని ఆందోళనకారులను శాంతింపజేయడంతో రాస్తారోకోను విరమించారు. మూసీ వాగు నుంచి ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజ మానుల నుంచి ఒక్కో ట్రాక్టర్‌కు నెలకు రూ.10వేల చొప్పున వసూలు చేయాలని 10రోజుల క్రితం గ్రామానికి చెందిన ముఖ్యులు సమావేశమై నిర్ణయించిన ట్లు తెలిసింది. దీనికి ట్రాక్టర్ యజమానులు కూడా అంగీకరించినట్లు సమాచారం. అయితే గ్రామ పంచాయతీకి సంబంధం లేకుండా ముఖ్యులందరితో కమిటీ ఏర్పాటుచేసి ఆ కమిటీకి డబ్బులు చెల్లించడం ద్వారా సమకూరే నిధులను గ్రామంలో గుళ్లు, గోపురాలు, బడుల్లో మౌలిక సదుపాయాల కోసం వెచ్చించాలని నిర్ణయించినట్లు వినికిడి. ఇదిలా ఉంటే ట్రాక్టర్ యజమానుల నుంచి డబ్బు తీసుకుని ఇసుక లోడ్లకు అనుమతిస్తే తమ సంగతేంటని గ్రామానికి చెందిన ఎడ్ల బండ్ల యజమానులు రోడ్డెక్కినట్టు అంతా చర్చించుకుంటున్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి



ఆసిఫాబాద్,:బడిలో ఉండాల్సిన బాలలతో పనులు చేయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అదనపు ఎస్పీ అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఏఆర్ హెడ్‌క్వార్టర్ వద్ద ఆపరేషన్ స్మైల్-09పై నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక బృందాలు జనవరి 1 నుంచి 31 వరకు జిల్లాలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి 43 మంది బాల కార్మికులను గుర్తించామన్నారు.

ఆసిఫాబాద్ డివిజన్‌లో 21 మంది, కాగజ్‌నగర్ డివిజన్‌లో 22 మంది బాలబాలికలను గుర్తించి వారి తల్లిదండ్రు లు, పనులకు కుదుర్చుకున్న యజమానులకు అవగాహన కల్పిం చామన్నారు. పోలీసులు, విద్యా, రెవెన్యూ, కార్మిక శాఖలు, బాలల రక్షణ విభాగం అధికారుల సంయుక్తంగా బాల కార్మికులను ఎవరైనా గుర్తిస్తే డయల్-100 లేదా 1098లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ బృంద సభ్యులను అదనపు ఎస్పీ అభినందించారు.

# రైతు బీమాతో ఎంతో ధీమా



లింగంపేట, ఫిబ్రవరి18: రైతును రాజు చేయాలని సంకల్పించిన సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న రైతు బీమా పథకం.. అన్నదాత కుటుం బాలకు భరోసా కల్పిస్తున్నది. రైతు ప్రమాదవశాత్తు, సాధార ణంగా మృతిచెందినా వారి కుటుంబాలు వీధిన పడకుండా రైతుబీమా పథకం అండగా నిలుస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం 15 ఆగ స్టు 2018 సంవత్సరంలో రైతుబీమా పథకాన్ని ప్రవేశపెట్టారు. రైతులు మృతిచెందితే వారి కుటుంబాలకు రూ. 5 లక్షలు అందజేసి ఆర్థిక చేయూత అందిస్తున్నది. 18 నుంచి 50 ఏండ్ల లోపు వయస్సు గల రైతులను పథకానికి అర్హులుగా ప్రకటించింది. రైతు మృతిచెందిన వెంటనే వ్యవసాయాధికారులు బీమా కంపెనీకి సమాచారం అందించి ఆర్థిక సహాయం అందేలా చూస్తున్నారు. మండలంలోని 41 గ్రామ పంచాయతీల పరిధిలోని వివిధ గ్రామాల్లో 8,443 మంది పట్టాదారు పాస్‌పుస్తకాలు ఉన్న రైతులను ఐదు క్లస్టర్ల పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఏఈవోలు గుర్తించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నాలుగు సంవత్సరాల కాలంలో 253 మంది రైతులకు 12 కోట్ల 65 లక్షల రూపాయలు చెల్లించారు. 2018-19 సంవత్సరంలో 38 మంది రైతులకు కోటీ 90 లక్షల రూపాయలు, 2019-20 సంవత్సరంలో 56 మంది రైతులకు రెండు కోట్ల 80 లక్షల రూపాయలు, 2020-21 సంవత్సరంలో 92 మంది రైతులకు నాలుగు కోట్ల 60 లక్షల రూపాయలు, 2021-22 సంవత్సరం జూలై మాసం వరకు 67 మంది రైతులకు మూడు కోట్ల 35 లక్షల రూపాయలు చెల్లించారు. రైతులు రూపాయి చెల్లించక పోయినప్పటికీ రైతు కుటుంబాల సంక్షేమా న్ని ప్రభుత్వం బాధ్యతగా తీసుకొని బీమా డబ్బులు చెల్లిస్తున్నది. రైతులు ప్రమాదవశాత్తు, సహజంగా మృతిచెందిన వారి కుటుంబాలకు బీమా అం దిస్తున్నాము. రైతు మృతి చెందితే మరణ ధ్రువీకరణ పత్రం, పట్టదారు పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, నామినీ బ్యాంకు ఖాతా పత్రాలు అందించిన వెంటనే ఆన్‌లైన్ చేస్తున్నాము. రైతు వివరాలు ఆన్‌లైన్ చేసిన అనంతరం నామినీ బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయి.

# పశువుల్లో వ్యాధి నివారణేలక్ష్యంగా ప్రభుత్వం చర్యలు


కోటగిరి: ప్రజావసరాలకు తగ్గట్టు పాల ఉత్పత్తిని పెంచేందుకు పశు సంవర్ధకశాఖ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నది. ఎదకు వచ్చిన జీవాలకు గోపాలమిత్రల ద్వారా ఏఐ (కృత్రిమ గర్భధారణ) ప్రక్రియను నిరంతరం చేపడుతుండగా.. తాజాగా ఆడ దూడలకు బ్రూసెల్లాసిస్ టీకా అందిస్తున్నది. ఎద సమయంలో పశువుల్లో గర్భస్రావాన్ని నిరోధించేందుకు ముందస్తుగానే 4 నుంచి 8 నెలల వయసు ఉన్న ఆడ దూడలకు ఫిబ్రవరి 4 నుంచి ఉచితంగా ఈ వ్యాక్సిన్ వేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 23,700 దూడలను గుర్తించి ఇప్పటి వరకు 17,600 దూడలకు టీకాలు చేశారు. దూడకు టీకా ఇచ్చిన వెంటనే వాటి చెవికి పోగు వేసి, యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్నారు. ఈ నెల 28వ తేదీ నాటికి వ్యాక్సినేషన్ పూర్తి చేయనున్నారు. పశువుల్లో గర్భస్రావం సమస్యకు చెక్ పడుతుండడంతో ఆర్థికంగా నష్టం తప్పుతుందని పాడి రైతులుసంతోషం వ్యక్తం చేస్తున్నారు. బ్రూసెల్లా.. ఇది పశువులకు సోకే అంటువ్యాధి. ఈ వ్యాధి సోకిన పశువులు ఈర్సుకుపోవడం లేదంటే కట్టకుండా ఉండడం జరుగుతుంది. ఇది అంటువ్యాధి కావడంతో మేకలు, గొర్రెలకు కూడా సోకుతుంది. ఈ నేపథ్యంలో ఈ వ్యాధి నివారణకు ప్రభుత్వం మూడేండ్లుగా బ్రూసెల్లా టీకాలను పశుసంవర్ధక శాఖ యంత్రాంగంతో ఉచితంగా ఇస్తున్నది. ఇందులో భాగంగా ఈ ఏడాది సైతం ఈ నెల 4న ప్రారంభించిన ప్రభుత్వం ముమ్మరంగా కొనసాగిస్తున్నది. జిల్లా వ్యాప్తంగా 23,700 దూడలు ఉండగా.. అందులో



ఇప్పటి వరకు 17,600 దూడలకు ఈ టీకాను ఇంటి దగ్గరకు వెళ్లి వేశారు. టీకా వేసిన అనంతరం పశువుకు చెవిపోగు వేయడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. పెద్దవాటికి ఈ వ్యాక్సిన్ వేస్తే ఉపయోగం ఉండనందుకు 3 నుంచి 8 నెలల వయస్సు దూడలకు మాత్రమే వేస్తున్నారు. ఈ వ్యాక్సినేషన్‌ను పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో అధికారులు సైతం ఈ ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయనున్నారు. వ్యాక్సిన్ వేయడంతో పాడి రైతులకు ఎంతో మేలు జరుగుతున్నది. ప్రస్తుతం చాలా మంది పాడి రైతులు మేలు జాతి పశువులను ఎక్కువగా పెంచుతున్నారు. ఇందులో జెర్సీ, హెచ్‌ఎఫ్, గిర్, ఒంగోలు, ముర్ర జాతులు ఉన్నాయి. ఈ వ్యాక్సిన్ వేయడంతో ఈ రకాలు పెద్ద మొత్తంలో ఉత్పత్తి కానున్నాయి.

# భూముల అమ్మకంపైనే ఆదాయం ఆశలు

హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టబోతోంది. గత ఏడాది కంటే భారీగా పద్దులు ఉండటం ఖాయంగా కనిపిస్తోంది. ఖర్చులు సరే.. మరి ఆదాయం ఎక్కడి నుంచి వస్తుంది..? ఈ సందేహం అందరికీ వస్తుంది. అయితే తెలంగాణ ప్రభుత్వం ఈ సారి ప్రజాకర్షక పథకాలను పెంచేందుకు ప్రజలపై ఓ మోస్తరుగా పన్నులు పెంచడంతో పాటు భూముల అమ్మి ఎక్కువగా నిధులు సమీకరించుకోవాలని చూస్తున్నట్లుగా తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వానికి వచ్చే పన్నుల్లో తెలంగాణ వాటా 2.10 శాతం. ఈ ప్రకారం రూ.21,470 కోట్లు తెలంగాణకు వస్తాయి. వీటికి కేంద్ర ప్రభుత్వ పథకాలు.. ఇతర గ్రాంట్స్ కూడా కలిపి రాష్ట్రానికి రూ.38 వేల కోట్లు మాత్రమే అందనున్నాయి. అప్పుల పరిమితిపై కూడా కేంద్రం నియంత్రణ విధించనుంది. ఈ



ఏడాది కార్పొరేషన్ల పేరుతో చేసిన అప్పులను కూడా పరిగణనలోకి తీసుకుని వచ్చే ఆర్థిక సంవత్సరంలో నిబంధనల ప్రకారం రావాల్సిన అప్పులను కూడా నియంత్రించడం ఖాయంగా కనిపిస్తోంది.

# కాలిబాటల ఆక్రమణ



కరీంనగర్ :రాజీవ్‌చౌక్ నుంచి గాంధీరోడ్డులో రెండు వైపులా స్మార్ట్‌సిటీలో భాగంగా పాదచారులు రాకపోకలు సాగించేందుకు వీలుగా ఏర్పాటు చేసిన నడకదారులు ఆక్రమణకు గురవుతున్నాయి. నగరపాలక కార్యాలయం సమీపంలో దుకాణాల సముదాయం ఎదురుగా ఫుట్‌పాత్ ఆక్రమణ అధికారులకు కనిపించడం లేదు. నిత్యం వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుండగా ఈసేవా కేంద్రానికి వెళ్లకుండా దారి మొత్తం అడ్డాగా మార్చుకొని ఆక్రమించారు. ఈ ప్రాంతంలో ప్రతి రోజు ఫిర్యాదులు వస్తున్నా పట్టించుకోవడం లేదు. పాదచారుల భద్రతకు పెద్దపీట వేస్తూ రూ.కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న కాలిబాటల నిర్వహణ గాలికి వదిలేశారు. వాటిపై పర్యవేక్షణ లేక దుకాణాదారులు ఆక్రమించుకుంటున్నారు. అలా నిర్మిస్తున్నారో లేదో ఆక్రమణలతో సామగ్రి ఉంచి మూసి వేస్తున్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థ, స్మార్ట్‌సిటీ, రహదారులు, భవనాల శాఖ పరిధిలోని ప్రధాన, అంతర్గత వీధుల్లో రూ.కోట్లు వెచ్చించి నడకదారులు నిర్మిస్తున్నారు. పాదచారులు సులువుగా రాకపోకలు సాగించేలా, రోడ్డు ప్రమాదాల నుంచి తప్పించేందుకు ఫుట్‌పాత్‌లకు ప్రాధాన్యం ఇచ్చారు. మూడేళ్లుగా వీటి నిర్మాణంపై నగర పాలక సంస్థ ప్రత్యేకంగా దృష్టి సారించింది. స్మార్ట్ రహదారి ఎక్కడ తీర్చిదిద్దినా కాలినడక తప్పనిసరి చేశారు. ఆ ప్రాంతం సుందరంగా కనిపిస్తుండటంతోపాటు నగర స్థాయి హోదాలా ఆకర్షిస్తోంది. రద్దీ సమయంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలతోపాటు నగరవాసులు రోడ్డుపై కాకుండా ఫుట్‌పాత్‌పై నడిచేందుకు ప్రయత్నిస్తే చీదరింపులే వినిపిస్తున్నాయి. దారి లేనట్లు ఇక్కడి నుంచి నడవడం ఏమిటని దుకాణాల యజమానులు బెదిరింపులకు దిగుతున్నట్లు ఇటీవల నడకదారిపై రాకపోకలు సాగించే ప్రజలు చెబుతున్నారు. దుకాణాల్లో ఎంత సామగ్రి ఉంటుందో అంతమేర బయట ఉంటుందని ఆగ్రహిస్తున్నారు. రాజీవ్‌చౌక్ నుంచి గాంధీరోడ్డు, నగర పాలక దుకాణాల సముదాయం ఎదురుగా, మార్కెట్ రోడ్డు, కలెక్టరేట్ రోడ్డు, ప్రభుత్వాసుపత్రి వెనక, సవారన్‌స్ట్రీట్, గోదాంగడ్డ, కశ్మీర్‌గడ్డ, సీపీ కార్యాలయం నుంచి బస్టాండ్ వైపు, జ్యోతినగర్, విద్యానగర్ రోడ్డుతోపాటు 14.5 కిలోమీటర్ల పొడవునా ఉన్న ప్రధాన రహదారులకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లు మాయమవుతున్నాయి. నడకదారులు ఆక్రమించకుండా ఉన్నతస్థాయిలో వీటి రక్షణకు ఆరు నెలల కిందట ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఫుట్‌పాత్‌లు, రోడ్ల మీద ఉన్న ఆక్రమణలపై అవగాహన కల్పించినా ఎప్పటిలాగే తయారైం ది. అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు పెరిగిపోవడం, క్షేత్రస్థాయిలో తిరుగుతున్న సిబ్బందిపై బ్లాక్‌మెయిల్ చేస్తుండటంతో చేసేది లేక వెనుదిరుగుతున్నారు. అదనపు కలెక్టర్ స్థాయిలో వీటి పర్యవేక్షణ చేయాలని గతంలో నిర్ణయించినా మున్నాళ్ల ముచ్చటగా మారుతోంది. రూ.కోట్ల ప్రజాధనం ఖర్చు చేసి నిర్మిస్తున్న వీటిని.. పాదచారులు వినియోగించుకోకుండా నిర్మించడం ఎందుకనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# విద్యుత్తు కోతలు.. తీరని వెతలు



కాగజ్‌నగర్ :సిర్పూరు– కాగజ్‌నగర్ నియోజకవర్గ పరిధిలో వరి సాగు ఎక్కువగా ఉంటుంది. సరిపడా నీటి వనరులు ఉన్నా.. అప్రకటిత కోతలతో అవస్థలు పడుతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. మొదట్లోనే పరిస్థితి ఇలా ఉంటే పంట చేతికివచ్చే దశలో చి'వరి'కి నీరందుతుందో లేదోనని కొందరు పొలా లను బీడుగా వదిలేస్తున్నారు. మరికొందరు దుక్కి దున్ని నాట్లు వేయకుండా వదిలేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. డిమాండ్‌కు అనుగుణంగా పై నుంచి సరఫరా లేక తరచూ అంతరాయం ఏర్పడుతోంది. దీనికితోడు సాంకేతిక సమస్యలు అన్నదాతల పాలిట శాపంగా మారాయి. మరోవైపు ఫిబ్రవరిలోనే ఎండలు మండుతుండటంతో విద్యుత్తు వినియోగం గరిష్ఠానికి చేరుతోంది. వీటి ప్రభావం పంటలపై పడుతోంది. త్రీఫేజ్ తిప్పలు..: జిల్లాలో దహెగాం, కౌటాల, సిర్పూర్(టి), కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, తిర్యాణి తదితర మండలాల పరిధిలో వరి ఎక్కువగా సాగవుతోంది. యాసంగిలో 52 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారుల అంచనా. ఏడు వేలకుపైగా వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లున్నాయి. వ్యవసాయానికి సంబంధించిన త్రీఫేజ్ విద్యుత్తు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. కొందరు గంటల తరబడి మోటార్ల వద్దే నిరీక్షిస్తున్నారు. 10 ఎకరాల్లో వరితో పాటు కూరగాయలు సాగు చేస్తున్నా. కరెంట్ కోతలతో ఇబ్బంది అవుతోంది. వ్యవసాయానికి నాలుగైదు గంటలు మాత్రమే త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. రాత్రి వేళ కళ్లలో వొత్తులు వేసుకొని ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. చివరి మడులకు నీరు అందక పంటలు ఎండుతున్నాయి. విద్యుత్తు అధికారులు మాత్రం రెండు విడతలుగా 16 నుంచి 18 గంటల వరకు నాణ్యమైన త్రీఫేజ్ విద్యు త్తును అందిస్తున్నట్లు చెబుతుండగా, కేవలం అయిదు గంటలు మాత్రమే సరఫరా చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. జిల్లాలో వరి, మిర్చి, వేరుశనగ, మొక్కజొన్న, మినుములు, కూరగాయలు సాగు చేస్తున్నారు. వరి సాగుకు నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఒక్కసారి ఎండితే మళ్లీ పుంజుకోవడం కష్టం. నిరంతరాయంగా మోటారు నడిస్తేనే అన్ని మడులకు నీరందుతుంది.కరెంటు సైతం ఎప్పుడో వస్తుందో తెలియక నిత్యం ఆరా తీయాల్సి వస్తోందని రైతులు అంటున్నారు.

# కుంగిన తరోడ వంతెన

## - నిలిచిన అంతర్రాష్ట్ర రాకపోకలు




ఆదిలాబాద్ : జైనథ్ మండలం తరోడ(బి) గ్రామం వద్ద 35 ఏళ్ల కిందట నిర్మించిన వంతెన పగుళ్లు తేలి కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. 2018 ఆగస్టు 16న కురిసిన భారీ వర్షానికి సాత్నాల ప్రాజెక్టు గేటు ఎత్తడంతో వంతెనపై వాగు ఉద్ధృతితో అప్రోచ్ రోడ్డు కోతకు గురైంది. వంతెనపై పగుళ్లు ఏర్పడి రాకపోకలు స్తంభించాయి. ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో ఉన్న ఈ వంతెనకు అప్పటి అధికారులు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి రాకపోకలు పునరుద్ధరించారు. వంతెనపై భారీ వాహనాల రాక పోకలు నిషేధించారు. తర్వాత ఎన్‌హెచ్ 353బీ జాతీయ రహదారిగా మారడంతో మహారాష్ట్రలోని చంద్రపూర్ నుంచి ఆదిలాబాద్‌కు వందల సంఖ్యలో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. తాజాగా వంతెన కుంగిపోయి, పగుళ్లు ఉండటాన్ని గ్రామస్థులు గుర్తించారు. రాకపోకలు స్తంభించాయి. వాహనాలు వెళ్లకుండా పోలీసులు నిరాల మీదుగా దారి మళ్లింపు చర్యలు చేపట్టారు. వంతెన కుంగడంతో అంతర్రాష్ట్ర రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. జైనథ్, బేల మండలాల ప్రజలు ఆదిలాబాద్ వెళ్లాలంటే నిరాల, అడ మీదుగా ఆదిలాబాద్ మండలం లాండసాంగ్వి మీదుగా వెళ్లాలి. ఈ దారి గుండా వెళ్లాలంటే అవస్థలు పడాల్సిందే. దారి పొడవునా గుంలమయంగా మారింది. ప్రతి రోజు ఉదయం పాఠశాలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ కార్యాల యాల్లో విధులు నిర్వహించే అధికారులు ఈ దారిగుండా రావాలి. గుంతలను పూడ్చి మరమ్మతులు చేపడితే ప్రమాదాలు జరగకుండా ఉంటుంది. ఇక్కడ ఇప్పటికప్పుడే కొత్త వంతెన నిర్మించడం సాధ్యమా అనే ప్రశ్నలు మొదలయ్యాయి. జిల్లాలోని బేల నుంచి జైనథ్ మండలం భోరజ్ వరకు ఉన్న ఈ జాతీయ రహదారి విస్తరణ కోసం ఇప్పటికే రూ.490 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో భాగంగా తరోడ వద్ద రూ.25 కోట్ల అంచనా వ్యయంతో హైలెవల్ వంతెనకు ప్రతిపాదించారు. ఇప్పుడున్న వంతెన కంటే 3 మీటర్లు ఎత్తులో ఈ వంతెన నిర్మించనున్నారు. కాకపోతే దీనికోసం టెండర్ల ప్రతిపాదన, టెండర్ల నిర్వహణకు నాలుగు అయిదు నెలల సమయం పడుతుందని అధికా రుల అంచనా. ఆ తరువాత వంతెన పనుల మొదలెట్టి పూర్తిచేయాలంటే ఏడాది వరకు సమయం పడుతుందని పేర్కొంటున్నారు. అప్పటి వరకు ప్రజలకు ఇబ్బందులు తప్పేలా లేవు. వంతెన పరిశీలన కోసం ఒకటి రెండు రోజుల్లో అధికారుల బృందం రానుంది. ఈ మేరకు జాతీయ రహదారుల డీఈ సుభాష్, జేఈ భూపేష్‌లు ఆదివారం వంతెనను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందించారు. ప్రత్యా మ్నాయ మార్గం కోసం జైనథ్ మండలం నిరాల నుంచి ముక్తాపూర్, అడ, ఆదిలాబాద్ మండలం అర్లి, లాండసాంగ్వి గ్రామాల మీదుగా ఆదిలాబాద్‌కు ఉన్న రహదారిని ఉయోగించుకునేలా ప్రతిపాదించారు. ప్రస్తుతం కుంగిపోయిన వంతెనను తాత్కాలికంగా ఉపయోగించవచ్చా? లేదా? అనేది కమిటీ నిర్ధారించనుంది.

# అధ్వానంగా తూనికలు, కొలతల శాఖ తీరు



భువనగిరి:మార్కెట్‌లో తూకాల్లో మోసాలు జరుగుతున్నా అరికట్టే వారే కరవయ్యారు. కొందరు వ్యాపారులు ఆడిందే ఆటగా మారింది. జిల్లా ఆవిర్భావం నుంచి ఇన్‌ఛార్జి అధికారే దిక్కు కావడంతో ఈ శాఖ తనిఖీలు నామమాత్రంగానే నిర్వహిస్తున్నారు. కూరగాయాలు, ఇతర నిత్యావసర సరకుల తూకంలో హెచ్చు తగ్గుల నియంత్రణ, తూకం యంత్రాల లైసెన్స్‌ల రెన్యూవల్‌పై పర్యవేక్షణ కొరవడింది. జిల్లాకు ఒక జిల్లా తూనికల కొలత అధికారి, ఇద్దరు అసిస్టెంట్‌లు ఒక ఆటెండర్ ఉండాలి. ప్రస్తుతం తూనికల కొలతల అధికారి సంజయ్‌కృష్ణ హైదరాబాద్‌లో ఓ జోన్ బాధ్యతలు నిర్వహిస్తూ జిల్లాలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇద్దరు అసిస్టెంట్ల పోస్టులు ఖాళీలు ఉన్నాయి. ఒక ఆటెండర్ కార్యాలయ విధులు నిర్వహిస్తున్నారు. అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారి ఒక్కరే జిల్లాలో 17 మండలాల్లో తనిఖీలు చేయాల్సి ఉంటుంది. గతంలో తనిఖీలు చేసిన కేసుకు సంబంధించి న్యాయస్థానాలకు హాజరు, సమావేశాలతో తనిఖీలు అంతంతమాత్రంగానే జరుగుతున్నాయి. జిల్లాలో పోలీసుల దాడులతో ఇటీవల పాల కల్తీ వ్యాపారం వెలుగులోకి వచ్చింది. రసాయ నాలతో కల్తీ పాలు తయారు చేస్తున్నారు. టీ పొడులు, కాఫీ, కారం పొడి, పసుపు, ఇతర వంట సామగ్రి కల్తీ ప్యాకెట్ల విక్రయాలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వివిధ రకాల ఎలక్ట్రికల్ వస్తువులు, హార్డ్‌వేర్, శానిటరీకి సంబంధించిన, నిర్మాణ సామగ్రిపై కంపెనీల వివరాలు లేకుండానే అమ్ముతున్నారు. దుకాణాల్లో ఆయా వస్తువులు తనిఖీలు చేసి సంబంధిత బ్రాండ్ ప్యాకింగ్ సరైనదో గుర్తించాలి. డీలర్ల నుంచి విక్రయ రికార్డుల పరిశీలన, స్టాంపింగ్ విషయాలు గుర్తించి నకిలీ లను అరికట్టాలి. మరోవైపు పెట్రోల్ బంకుల్లోనూ మూడు నెలలకొకసారి పరిశీలించాల్సి ఉన్నా ఎక్కడా తనిఖీలు చేసిన దాఖలులు లేవు. హైదరాబాద్‌తోపాటు జిల్లాలో బాధ్యతలు నిర్వహిస్తూ అన్ని మండలాలలో తనిఖీలు చేస్తున్నాం. నిబంధనలకు విరుద్ధంగా తూకం హెచ్చు తగ్గులు ఉన్నవాటిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నాం. ఎక్కడైనా నకిలీలు, తూకంలో మోసానికి సంబంధించి ఫిర్యాదులు చేసినట్లయితే తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకుంటాం.

# అసంపూర్తి సర్వీసు రోడ్డుతో అవస్థలు




చౌటుప్పల్ :చౌటుప్పల్ పురపాలిక కేంద్రంలో సర్వీసు రోడ్డు అసంపూర్తిగా ఆగిపోయింది. మల్కాపురం నుంచి నందిగామ వరకు జాతీయ రహదారిని నిర్మించిన జీఎంఆర్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణ గుత్తేదారు సంస్థ ఈ పనిని పూర్తి చేయాల్సి ఉంది. వారు స్థానికంగా 2014లో సర్వీసు రోడ్డును జాతీయ రహదారికి ఇరువైపులా నిర్మించారు. స్థానికులు కొందరు తమ సొంత స్థలం అంటూ అభ్యంతరం తెలపడంతో స్థానికంగా బస్‌స్టేషన్ పక్కన సమాధులు ఉన్న చోట, కళాంజలి దుకాణం ప్రాంతంలో తారు రోడ్డు వేయలేదు. లక్కారంలో అడ్డుగా ఉన్న దర్గా విషయంలో ముతవలి అభ్యంతరం చెప్పడంతో సర్వీసు రోడ్డు నిర్మించకుండా వదిలేశారు. దీంతోపాటు స్థానికంగా చెరువు అలుగు నుంచి విడుదలయ్యే వరద నీరు పారేందుకు ప్రత్యేకంగా కాలువలు నిర్మించలేదు. దీంతో రెండేళ్ల క్రితం అలుగు నుంచి విడుదలైన వరదనీరు సర్వీసు రోడ్డును ముంచెత్తింది. ఇళ్లు జలమయం అయ్యాయి. చెరువు అలుగు ప్రదేశం నుంచి వలిగొండ చౌరస్తా వరకు సర్వీసు రోడ్డును పురపాలిక ఆధ్వర్యంలో పొక్లెయిన్‌తో తవ్వి వరద నీటిని డ్రైనేజీలోకి మళ్లించాల్సి వచ్చింది. ఆ గోతులు అలాగే ఉన్నాయి. సర్వీసు రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదు. పాదచారులు, వాహనదారులు నిత్యం నరకయాతన పడుతున్నారు. చౌటుప్పల్–లక్కారం మధ్య రాకపోకలకు సర్వీసు రోడ్డు నిర్మాణం పూర్తి చేయలేదు. దీంతో దర్గా ఎదుటి నుంచి మళ్లీ సర్వీసు రోడ్డులోకి హైవేపై రాంగ్ రూట్‌లో వంద మీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. దర్గా సమీపంలో ట్రాఫిక్ పోలీసులు మాటు వేసి రాంగ్‌రూట్‌లో వచ్చావంటూ ఫొటో తీసి జరిమానా చలాన్లను ద్విచక్రవాహనదారుల ఇళ్లకు పంపుతున్నారు. ఇది నిత్యం ఇక్కడ ఎదురయ్యే సమస్య. రెండోది...వివిధ అవసరాల కోసం ఇళ్ల నుంచి రోడ్డుపైకి వచ్చిన వాహనదారులు వారి వాహనాలను నిలిపేందుకు పట్టణ కేంద్రంలో పార్కింగ్ స్థలాలను ఎక్కడా కేటాయించలేదు. దీంతో గత్యంతరం లేక సర్వీసు రోడ్డు పక్కన నిలుపుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఆ వాహనాల ఫొటోలు తీసి జరిమానా విధిస్తున్నారు. సర్వీసు రోడ్డు నిర్మాణం పూర్తి చేసినా, తమకీ జరిమానాలు తప్పేవని వాహనదారులు లబోదిబోమంటున్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చౌటుప్పల్‌లో ఇరువైపులా సర్వీసు రోడ్డును నిర్మించాల్సిన బాధ్యత మా సంస్థదే. 2014లో సర్వీస్ రోడ్డు నిర్మాణం చేస్తున్న సమయంలో స్థలం విషయంలో అభ్యంతరం వచ్చింది. కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో పనులు ఆపేశాం. కోర్టు నుంచి ఆదేశాలు వస్తే అసంపూర్తి సర్వీసు రోడ్డును పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

# అమలుకాని నిషేధం..ఆగని ప్లాస్టిక్ వినియోగం



భైంసా:పాలిథిన్ ప్రభావంతో ప్రజలు, ఇతర జీవాల ఆరోగ్యానికి నష్టదాయకమని గుర్తించిన ప్రభుత్వం వాటి వినియోగాన్ని నిషేధించింది. వాటితో తయారయ్యే వస్తువుల వ్యర్థాలతోనూ పర్యావరణం దెబ్బతిని ప్రకృతి వైపరిత్యాలకు దారితీస్తోంది. పాలిథ్విన్ వాడకంతో ఎ దురయ్యే అనర్థాలపై అవగాహన కల్పించినా జనంలో మార్పు రావ డం లేదని పర్యావరణ హితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులు ఉండడంతో అవగాహన లేక వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగం యోగక్షేమం కాదని తెలిసినా పట్టణ వాసులు, విద్యావంతులు, ఉద్యోగులు అదే బాటలో వెళ్తున్నారు. మార్కెట్‌నుంచి వస్తువులు, సరకులను దుకాణ దారులు ఇచ్చే ప్లాస్టిక్ సంచుల్లో తెచ్చుకోవడం పరిపాటిగా మారింది. మరోవైపు హోటళ్లు, కర్రీ పాయింట్‌ల నుంచి వేడి ఆహార పదార్థాలు, కూరలు, సాంబారు, ఛాయ్, కాఫీలను పాలిథ్విన్ పొట్లాల్లో తెచ్చుకుని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. 2022 జులైలో 75 మైక్రాన్ల లోపు ప్లాస్టిక కవర్లను ప్రభుత్వం నిషేధించగా డిసెంబరులో 121 మైక్రాన్ల ఉత్పత్తులను నిషేధిత జాబితాలో చేర్చింది. అమలులో అధికారులు మొక్కుబడిగా ఒకటి రెండు సమావేశాలు నిర్వహించి ఇక బాధ్యత తీరిపోయిందని మళ్లీ అటు వైపు దృష్టి సారించక పోవడంతో ప్లాస్టిక్ విక్రయాలు, వినియోగం కొనసాగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల తనిఖీలు, జరిమానాలు నామమాత్రమే అయ్యాయి. పాలిథిన్ నిషేధంపై అధికారులు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు ముందుకొచ్చి ఉద్యమంలా ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరముంది. ప్లాస్టిక్ ప్రభావంతో జరిగే అనర్థాలను ప్రజలకు వివరించాలి. దుకాణదారులు, హోటళ్ల యజమానులు, కూరగాయలు, పండ్ల విక్రేతలతో ఆధికారులు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలి. ప్రతి ఒక్కరిలో మార్పు రావాలి. ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలి. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే కృషి చేయాలి. పేపర్ టీకప్పు. విస్తరాకులపై పలుచని పాలిథిన్ పొర ఉంటుంది. వేడి పదార్థాలు వేసినప్పుడు ఆ పొర కరిగి మనం తీసుకనే పదార్థంలో కలిసి కడుపులోకి చేరి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని నిపుణులు తెలుపుతున్నారు. వేడి పదార్థాలు, పాలు, పెరుగు వంటి వాటికి డబ్బాలు, గిన్నెలు భోజనానికి పళ్లాలు వినియోగించాలని సూచిస్తున్నారు.

# టెండర్లు కొలిక్కి వచ్చేదెన్నడు?



మహబూబ్‌నగర్ : దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్న చందంగా మారింది రహదారుల పరిస్థితి.. కొన్నేళ్లుగా వర్షాలకు దెబ్బతిన్న ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని నిశ్చయించిన ప్రభుత్వం ఆమేరకు నిధులు మంజూరు చేసింది. వీటితో గతుకుల రహదారులకు మహర్దశ వచ్చిందని ప్రజలు, వాహనదారులు సంబరపడ్డారు. అయినా పరిస్థితిలో ఇప్పటివరకూ ఎలాంటి మార్పూ రాలేదు. మరమ్మతులు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయి. 2021–22 వార్షిక ప్రణాళిక ప్రకారం రెండు నెలల క్రితం నిధులు మంజూరైనా టెండర్ల ప్రక్రియ ఓ కొలిక్కి రాకపోవడంతో రహదారుల అభి వృద్ధికి అడుగులు ముందుకు పడడం లేదు. గతంలో పనులు చేపట్టిన గుత్తేదారులకు బిల్లుల చెల్లింపులో జాప్యమే ఇందుకు కారణమని సంబంధిత అధికారుల ద్వారా తెలిసింది.వనపర్తి జిల్లాలోని పెద్ద మందడి, ఖిల్లాగణపురం మండలాల్లోని వివిధ గ్రామాలకు వెళ్లే ఆర్ అండ్‌బీ రహదారులు అనేక చోట్ల దెబ్బతినడంతో రెండు, మూడేళ్లగా వీటిపై ప్రయాణాలు నరకప్రాయంగా మారాయి. ఖిల్లాగణపురం మండలంలోని సోలీపూర్, మానాజీపేట, శాపూర్, ఖిల్లాగణపురం, రోడ్డు మీదితండా, తిర్మలాయపల్లి శివారు వరకు రహదారిపై అడుగడుగునా ఏర్పడిన గుంతలతో తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోందని వాహనదారులు వాపోతున్నారు. పెద్దమందడి మండలంలోని గట్టుఖానాపూర్, ఊరంచుతండాల మీదుగా వెల్టూరు వరకు దాదాపు పది కిలోమీటర్ల మేర రోడ్డు దెబ్బతిని, పరిస్థితి అధ్వానంగా మారింది. వీటితోపాటు ఇతర గ్రామాలకు వెళ్లే రోడ్లు కూడా గుంతలమయంగా మారాయి. వనపర్తి జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ డిపో నుంచి పదిహేను నిమిషాలకో బస్సు చొప్పున ప్రయాణిస్తుంటుంది. ఈ మండలాల నుంచి ఇతర ప్రాంతాలకు ప్రయాణించే కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలతో పాటు ఇతర భారీ వాహనాల సంఖ్య కూడా అధికంగానే ఉంటుంది. దెబ్బతిన్న రోడ్లపై ఎప్పుడు ఎక్కడ ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనన్న భయాందోళనల మధ్య ప్రయాణించాల్సి వస్తోందని వాహనదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# గిరి' రైతులను ఊరిస్తున్న త్రీఫేజ్ కరెంట్!



ఆదిలాబాద్:ఉచిత త్రీఫేజ్ విద్యుత్తు కనెక్షన్ల కోసం ఎంపికైన ఆదివాసీ గిరిజన రైతులకు త్రీఫేజ్ విద్యుత్తు సౌ కర్యం కల్పించడంలో చేన్ల వరకు విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయడంతోపాటు తీగలు అమర్చడం, ముగ్గురు, నలుగురు రైతులుంటే వారిని కలిపి 25 కేవీఏ, అయిదు నుంచి 10 మంది వరకు ఉంటే వారి కోసం 63 కేవీఏ, 10 నుంచి 100 మంది రైతుల వరకు 100 కేవీఏ నియంత్రికలను ఏర్పాటు చేయాల్సి ఉంది. దీని కోసం అవసరమైన నిధులను ఐటీడీఏ ద్వారా నేరుగా తెలంగాణ ఉత్తర విద్యుత్తు పంపిణీ సంస్థ(టీఎస్‌ఎన్‌పీడీసీ ఎల్)కు చెందిన అధికారులకు డీడీల రూపంలో చెల్లిస్తోంది. అటవీశాఖ అనుమతులు లేకపోవడంతో పనుల్లో తీవ్ర జా ప్యం జరుగుతోంది. ఉమ్మడి జిల్లాలోని 200 గ్రామాలు రిజర్వు అటవీ ప్రాంతంలో ఉన్నాయని వాటిలో అనుమతి లేదని అటవీశాఖ అభ్యంతరం తెలపడంతో పనులు నిలిచిపోయాయి. ఇంకా 49 గ్రామాలలో పనులు కొనసాగుతున్నాయి. ఉట్నూరు మండలం హీరాపూర్, దొంగచింత, శాంతపూర్, బాబాపూర్, కామాయిపేట గ్రామాలు అటవీ ప్రాంతంలో ఉన్నాయని అక్కడ పనులు చేయడానికి అటవీశాఖ అనుమతి ఇవ్వలేదు. ఇచ్చోడ మండలంలోని దాబా, బాబ్జిగూడ, గోండుగూడ గ్రామాలలోనూ పనులు నిలిచిపోయాయి. సిరికొండ మండలం పోచంపల్లి, రిమ్మా, చీమన్‌గోంది, కొలాంగూడలలో ఆగిపోయాయి. కెరమెరి, తిర్యాణి, సిర్పూరు(యు) మండలాలలోని గ్రామాలలో అటవీశాఖ అనుమతి లేదని పనులను అడ్డుకుంది. నిర్మల్ జిల్లాలోని పెంబి, ఖానాపూర్, కడెం మండలాలల్లోని గ్రామాల్లో ప్రభుత్వం అడ్డుకుంది. ఈయన ఉట్నూరు మండలం శాంతాపూర్‌కు చెందిన ఆదివాసీ రైతు మాన్కు. ఈయనకు మూడెకరాల వ్యవసాయ భూమి ఉంది. త్రీఫేజ్ కరెంటు సదుపాయం లేక వర్షాధారంగానే సేద్యం చేయాల్సిన పరిస్థితి. వీరి గ్రామానికి త్రీఫేజ్ కరెంటు సౌకర్యం మంజూరైనా అటవీశాఖ అనుమతి లేదని పనులను అడ్డుకుంది. ఇది ఉదాహరణ మాత్రమే. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందలాది మంది గిరిజన రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదు. అటవీశాఖ అభ్యంతరాలతో 200 గ్రామాలలో నిలిచిపోయిన పనులను ప్రారంభించేందుకు కావాల్సిన అనుమతుల కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నాం. అటవీశాఖ ఉన్నతాధికారులకు సమస్యను వివరించాం. అనుమతి రాగానే పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం.

# కేంద్రం వంచన.. రాష్ట్రం భరోసా



కరీంనగర్ : ఉపాధి హామీ పథకానికి ఒకవైపు కేంద్రం నిధుల్లో ఏటా కోత విధిస్తూ వస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అధిక నిధులు కేటాయించి నిరుపేదలకు భరోసానిస్తున్నది. రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబాలకు ధైర్యం కల్పిస్తున్నది. గతేడాదితో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో 248 కోట్లు అదనంగా ప్రకటించడం అందుకు నిదర్శనంగా కనిపిస్తున్నది. దీంతో కూలీల్లో ఆనందం వ్యక్తమవుతున్నది. ఇక నిరంతరాయంగా పనులు కొనసాగనున్నాయనే ధీమా కనిపిస్తున్నది. ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు పెంచాలంటూ నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నా కేంద్రం మాత్రం తగ్గిస్తూ వస్తున్నది. పైగా, ప్రస్తుతం కొనసాగుతున్న పనులపైనా ఆంక్షలు విధిస్తూ, నిధుల విడుదలకు అనేక కొర్రీలు పెడుతున్నది. గతేడాది దేశవ్యాప్తంగా 86 వేల కోట్లు కేటాయిస్తే, రాష్ట్రానికి 2,498 కోట్లు ఇచ్చింది. ఈ సారి కేంద్ర బడ్జెట్‌లో భారీగా కోత పెట్టి కేవలం 60 వేల కోట్లకే పరిమితం చేసింది. ఈ లెక్కన రాష్ట్రానికి 1700 కోట్లు మాత్రమే వచ్చే అవకాశం ఉన్నది. దీనిని బట్టి చూస్తే గతేడాది కంటే సుమారు 800 కోట్లు కోత పడనున్నది. ఈక్రమంలో ఉపాధి పనులపై కూలీలు పెట్టుకున్న ఆశలు వదులుకుంటున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 1,648 కోట్లు కేటాయించింది. గత బడ్జెట్‌లో 1,400 కోట్లు కాగా, కంద్రం మాత్రం తగ్గిస్తూ వస్తున్నది. పైగా, ప్రస్తుతం కొనసాగుతున్న పనులపైనా ఆంక్షలు విధిస్తూ, నిధుల విడుదలకు అనేక కొర్రీలు పెడుతున్నది. గతేడాది దేశవ్యాప్తంగా 86 వేల కోట్లు కేటాయిస్తే, రాష్ట్రానికి 2,498 కోట్లు ఇచ్చింది.ఈసారి అదనపు కేటాయింపులు చేయడంతో అన్ని వర్గాలకు చెందిన కూలీల్లో సంతోషం వ్యక్తమవుతున్నది. ఉమ్మడి పాలనలో ఉపాధి కోసం వలసదారి పట్టిన కూలీలంతా స్వరాష్ట్రంలో తిరుగుదారి పట్టారు. గతంలో జిల్లా నుంచే అధిక కూలీల వలస ఉండేది. సీఎం కేసీఆర్ చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల మూలంగా పుష్కలంగా నీటి నిల్వలు పెరిగి, పల్లెల్లో సాగు విస్తీర్ణం ఊహించని స్థాయికి పెరిగింది. వ్యవసాయ సీజన్‌లో ఆ పనులకు వెళ్తూనే, ఖాళీ సమయంలో ఉపాధి హామీ పథకంలో కొనసాగుతున్న పనులకు వెళ్తూ, తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో ఇక ఉపాధి పథకం నిర్వీర్యం అవుతుందనే భావనలో ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిన నిధులతో కరీంనగర్ జిల్లాలోని 2,31,560 మంది కూలీల్లో సంతోషం కనిపిస్తున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మహిళా కూలీలు పొగడ్తలతో ముంచెత్తుతుండగా, రాష్ట్రంలోనే కాదు దేశంలోనూ కేసీఆరే పరిపాలించాలంటూ ఆకాంక్షిస్తున్నారు. ఉపాధి హామీ పనులను నిరంతరాయంగా కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయించడంపై కార్మిక సంఘాల నాయకులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# నల్లబజారుకు చౌక బియ్యం..!



కాకినాడ :జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ అపహాస్యమవుతోంది. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ సమర్థంగా లేకపోవడం.. కొందరు అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంతో పేదలకు రాయితీపై అందిస్తున్న చౌక బియ్యం యథేచ్ఛగా నల్లబజారుకు తరలిపోతోంది. మొన్నటి వరకు ప్రజల దగ్గర బియ్యం కొని ఒక దగ్గర నిల్వచేసి మిల్లులకు తరలించే పరిస్థితి నుంచి.. ఇప్పుడు నేరుగా చౌక దుకాణం నుంచే నల్లబజారుకు తరలిస్తున్నారు. కొం దరు డీలర్లు, ఇంటింటికీ రేషన్ పంపిణీ చేసే ఎండీయూ ఆపరేటర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు కుమ్మక్కై ఈ అక్రమాలకు పాల్పడుతున్నారనే విమర్శలున్నాయి. ప్రతి నెల మండలస్థాయి నిల్వ కేంద్రాల నుంచి చౌక దుకాణాలకు బియ్యం, కందిపప్పు, పంచదార సరఫరా చేస్తున్నారు. చౌక దుకాణం నుంచి రోజూ సంబంధిత ఎండీయూ వాహనం ద్వారా ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయాలి. వాహనాల్లో తక్కువ సరకును తీసుకెళ్లి, కార్డుదారుల నుంచి వేలిముద్రలు తీసుకుని బియ్యం బదులు కిలోకు రూ.12 చొప్పున నగదు ఇస్తున్నారు. మిగిలిన బియ్యాన్ని మిల్లులకు తరలిస్తుండగా.. కొందరు డీలర్లు బరితెగించి ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి సరకు డిపోకు రాగానే కొంత నిల్వను మిల్లులకు తరలించే పరిస్థితి నెలకొంది. జిల్లాలో 6.48 లక్షల కార్డులకు 9,000 టన్నుల బియ్యాన్ని ప్రభుత్వం రాయితీపై అందిస్తుంటే.. 30 శాతం మేర పక్కదారి పడుతున్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారులే అంచనా వేస్తున్నారు. పెద్దాపురం పట్టణంలోని 8వ నంబరు చౌక దుకాణం నుంచి 108.65 క్వింటాళ్ల బియ్యాన్ని నల్లబజారుకు తరలించారు. ఇక్కడ కేవలం 400 కార్డులకే రేషన్ పంపిణీ జరిగింది. మిగతా కార్డులకు పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని అమ్మేశారు. ప్రజల ఫిర్యాదు నేపథ్యంలో అధికారులు తనిఖీలు నిర్వహించగా, ఈ అక్రమం వెలుగులోకి వచ్చింది. ఆ డీలరుపై చర్యలు తీసుకోవాలని అక్కడి ఆర్డీవోకు సిఫార్సు చేశారు. సామర్లకోట పట్టణంలో 61వ చౌకదుకాణ డీలరును 19వ నంబరు రేషన్ షాపునకు ఇన్‌ఛార్జిగా నియమించారు. దీన్ని నిర్వహిస్తున్న డీలరు ముందస్తుగా బియ్యాన్ని అమ్మేశారు. దీనిపై ఫిర్యాదు రావడంతో ఈనెల 13న పౌరసరఫరాల శాఖ అధికారులు తనిఖీలు చేయగా, 89.09 క్వింటాళ్ల బియ్యం, 154 కిలోల పంచదార, 61వ చౌక దుకాణంలో 47.08 క్వింటాళ్ల బియ్యం, 45 కిలోల పంచదార, 15 కిలోల కందిపప్పును నల్లబజారులో విక్రయించినట్లు నిర్ధారించారు. ఆ డీలర్‌పై 6ఏ కేసు నమోదు చేశారు. జనవరి 20న పెదపూడి మండలం, ఏపీ త్రయంలో 3వ నంబరు చౌక దుకాణంలో పౌరసరఫరాల అధికారులు తనిఖీ చేయగా, 23 క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా తరలించినట్లు గుర్తించి, డీలరుపై 6ఏ కేసు పెట్టారు. ఇటీవల తుని మండలం, రేఖవానిపాలెంలో అక్రమంగా తరలించేందుకు వాహనంతో సిద్ధంగా ఉన్న చౌక బియ్యం, పంచదార, కందిపప్పు విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు.

# చెరువు స్థలంపై కన్నేశారు!



బుక్కరాయసముద్రం:జిల్లా కేంద్రానికి పక్కనే బుక్కరాయసముద్రం పరిధిలో ఉన్న పురాతన చిక్కవడియార్ చెరువు స్థలాన్ని కొందరు వ్యక్తులు చదునుచేశారు. దాన్ని తమ భూమిలో కలిపేసుకునే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. 777 సర్వేనెంబరులో చిక్కవడియార్ చెరువు దాదాపుగా రెండు వేల ఎకరాల్లో విస్తరించి ఉంది. బుక్కరాయసముద్రం అనంతపురం పట్టణ సమీపంలో ఉండటంతో ఇక్కడ భూములకు అధిక డిమాండు ఉంది. దీంతో చెరువు పక్కనే భూములు ఉన్న యజ మానుల కన్ను చెరువు స్థలంపై పడింది.క్రమంగా చెరువు స్థలం చదును చేసి తమ భూమిలో కలిపేసుకుంటున్నారు. బుక్కరాయసముద్రం నుంచి దేవ రకొండ వెళ్లే దారిలో సత్యసాయి తాగునీటి పథకం ఎదురుగా ఉన్న చెరువు స్థలాన్ని పక్కనే భూమి ఉన్న ఓ వ్యక్తి 20 సెంట్లమేర చదును చేశాడు. ఇక్కడ సెంటు ధర రూ.2 లక్షలు పలుకుతోంది. ఇలా ఎంతో విలువైన చెరువు స్థలం అన్యాక్రాంతం అవుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆక్రమణలను అడ్డుకుని చెరువు స్థలాన్ని సంరక్షించాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై సూక్ష్మ సాగునీటిపారుదల శాఖ ఇంజినీరు నాగభవ్యను వివరణ కోరగా చదును చేసిన స్థలాన్ని పరిశీలించి చెరువుస్థలం ఆక్రమించినట్లు నిర్ధారణ అయితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# అనుమానాస్పద స్థితిలో కార్మికుడి మృతి



పెద్దాపురం :పెద్దాపురం పట్టణ పరిధిలోని పట్టాభి ఆగ్రో (సైరస్ ఓవర్ సీస్) పరిశ్రమలో ఓ కార్మికుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సీఐ షేక్ అబ్దుల్ నబీ తెలిపిన వివరాల ప్రకారం...సామర్లకోట పట్టణం గణపతినగరానికి చెందిన గౌరిశెట్టి రాజు (36) పరిశ్రమలో రెండేళ్లుగా పనిచేస్తున్నారు. రాత్రి 8.30 గంట లకు విధులకు హాజరయ్యారు. అర్ధరాత్రి 2.30 గంటల నుంచి ఆయన కనిపించడం లేదంటూ తోటి కార్మికులు సంబంధిత అధికారులకు ఫి ర్యాదు చేశారు. ఉదయానికి భర్త ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు ఆదివారం పరిశ్రమ అధికారులను అడగ్గా పొంతన లేని సమాధానాలు చెప్పారు. దీంతో వారు పోలీసులను ఆశ్రయించారు. పెద్దాపురం ఎస్సై వి.సురేష్‌బాబు సిబ్బందితో పరిశ్రమ వద్దకు చేరుకుని విచారణ చేపట్టారు. ఈ క్రమంలో మహిళా సూపర్‌వైజర్ వీర వెంకటనాగఉమ వచ్చి పరిశ్రమ ఆవరణలోని మహిళలు వినియోగించే మరుగుదొడ్డిలో రాజు విగతజీవిగా పడి ఉన్నట్లు చెప్పారు. ఆ సమయంలో అక్కడే ఉన్న మృతుడి బంధువులు, స్నేహితులు, సీఐటీయూ, జనసేన నాయకులు రాజు మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, సమగ్ర విచారణ చేపట్టాలని ఆందోళనకు దిగారు. అన్నీ తెలిసి సమాచారం దాచిపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ హెచ్ఆర్ శ్రీహరిపై మృతుడి బంధువులు దాడికి యత్నించారు. పోలీసులు వారించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.ˊసమాచారం అందుకున్న పెద్దాపురం డీఎస్పీ సుంకర మురళీమోహన్ ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. సీసీ ఫుటేజీలో రాజు బాత్‌రూమ్ లోపలికి వెళ్తున్న దృశ్యాలు స్పష్టంగా కనిపించాయని పోలీసులు చెబుతున్నారు. ఈ క్రమంలో మహిళా సూపర్‌వైజర్ వీర వెంకటనాగఉమ వచ్చి పరిశ్రమ ఆవరణలోని మహిళలు వినియోగించే మరుగుదొడ్డిలో రాజు విగతజీవిగా పడి ఉన్నట్లు చెప్పారు. ఆ సమయంలో అక్కడే ఉన్న మృతుడి బంధువులు, స్నేహితులుమృతుడి కుటుంబానికి రూ. 12 లక్షలు ఇవ్వడానికి పరిశ్రమ యాజమాన్యం అంగీకరించింది.


# అంగన్‌వాడీల నిర్వహణ అస్తవ్యస్తం




అనంతపురం :రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉష శ్రీచరణ్ సొంత ఉమ్మడి జిల్లాలోనే అం గన్‌వాడీల నిర్వహణ అధ్వానంగా తయారైంది. క్షేత్ర స్థాయి కీలక అధికారులైన సీడీపీఓ, సూపర్‌వైజర్ల పనితీరు దయనీయంగా మారింది. రోజువారి విధులకు పంగనామాలు పెడుతున్నారు. దీంతో గర్భిణి, బాలింతలు, బాలలకు పౌష్టికాహారం సక్రమంగా అందడం లేదు. సంబంధిత గ్రామ/వార్డు సచివాలయాల మహిళా సంరక్షణ కార్యదర్శులు(ఎంఎస్‌కే) కొందరు అంగన్‌వాడీ కేంద్రాలకు చుట్టపుచూపులా వెళ్లి వస్తున్నారు. వీరిపైనే సీడీపీఓ, సూపర్‌వైజర్లు ఆధారపడ్డారు. దీంతో పర్యవేక్షణ అటకెక్కింది. కొందరు సీడీపీఓలు నివాసాలకే పరిమితం అవుతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. చాలా మంది సూపర్‌వైజర్లు సైతం విధులకు డుమ్మా కొడుతున్నారు. క్షేత్ర పర్యటనలను విస్మరించారంటూ ఇటీవల దృశ్య సమీక్షలో రాష్ట్ర స్థాయి అధికారి ప్రస్తావించడం అధ్వాన స్థితికి అద్దం పడుతోంది. ఉమ్మడి జిల్లాలో 5126 అంగన్‌వాడీ కేంద్రాలు.. వాటి పరిధిలో 3,12,412 మంది లబ్ధిదారులు ఉన్నారు. ప్రతి నెలా 25 కోడిగుడ్లు, పిల్లలకు 2.5 లీటర్ల పాలు, గర్భిణి, బాలింతలకు 5లీటర్ల చొప్పున పాలుతోపాటు బియ్యం, కందిపప్పు, కూరగాయలు, ఆకుకూరలు.. వంటి వాటితో పౌష్టికాహారం ఇవ్వాలి. ఈ ప్రక్రియ క్షేత్ర స్థాయిలో అస్తవ్యస్తంగా నడుస్తోంది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సీడీపీఓ, సూపర్‌వైజర్ నెలలో 20 రోజులు విధిగా క్షేత్ర పర్యటనకు వెళ్లాలి.

పౌష్టికాహార పంపిణీ, విద్యా బుద్ధులు, పిల్లల ఎత్తు, బరువు కొలతలు తీస్తున్నారా.. లేదా.. పరిసరాలు, పరిశుభ్రత... వంటి అంశాలను ఆరా తీయాలి. క్రమం తప్పకుండా అన్నప్రాసన, సీమంతం కార్యక్రమాలకు హాజరు కావాలి. పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. అనేక ప్రాంతాల్లో అంగన్‌వాడీలు డుమ్మా కొడుతున్నారు. ఆయాలే అన్నీ తానై చూసుకుంటున్నారు. సీడీపీఓ, సూపర్‌వైజర్లు తప్పక విధులకు వెళ్లాలి. ప్రతి ఒక్కరూ నెలలో కనీసం 20 రోజులు క్షేత్ర పర్యటన చేయాలి. ఫిర్యాదు చేస్తే విచారించి చర్యలు తీసుకుంటాం. పౌష్టికాహారం సరిగా అందించకపోతే సమాచారం అందించాలి.

# తాడిపత్రిలో విచ్చలవిడిగా జూదం



తాడిపత్రి:తాడిపత్రి పురపాలికలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మట్కా ఇతర జూదాలు, అక్రమ మద్యం విక్రయాల వంటివి విచ్చలవిడిగా సాగుతున్నాయి. పట్టణంలో 1.30 లక్షల జనాభా ఉండగా.. సగంపైనే మధ్య తరగతి, దిగువ తరగతి ప్రజలు ఉన్నారు. మధ్యతరగతి, దిగువ తరగతి ప్రజల్లో కనీసం 25 శాతం మంది పైగానే వివిధ రకాల జూదాలకు అలవాటు పడ్డారని అంచనా. ప్రధానంగా అంబేడ్కర్‌నగర్, నందలపాడు, సీపీఐ కాలనీ, చేనేత కాలనీ, భగత్‌సింగ్‌నగర్, టైలర్స్ కాలనీ పలు వాటిల్లో మట్కా ఎక్కువగా ఆడుతున్నారు. దీంతో ఆయా కాలనీ ప్రజలు అప్పుల ఊబిలో కూరుకుపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటికి బానిసైన శ్రీనివాసపురానికి చెందిన ఓ యువకుడు అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్నాడు. గన్నెవారిపల్లి కాలనీ చెందిన మరో యువకుడు వీటి వల్ల చేసిన అప్పులు తీర్చటానికి ఇంటిని తాకట్టు పెట్టాల్సి వచ్చింది. పట్టణంలో పలుచోట్ల పట్టపగలు ఆరుబయటే పలువురు బీటర్లు మట్కా రాస్తున్నారు. రోజూ మధ్యాహ్నం 12.30 నుంచి 2.00 గంటల వరకు అంబేద్కర్ కూడలిలోని ఫాస్ట్‌ఫుడ్ తోపుడు బండ్ల వద్ద యథేచ్ఛగా మట్కా రాస్తున్నా పోలీసులు పట్టించుకోవటం లేదు. అంబేద్కర్‌నగర్, శివాలయం వీధి, నందలపాడు పలు కాలనీల్లో దాదాపు 20 మందికి పైగా బీటర్లు మట్కా రాస్తున్నారు. ఆయా కాలనీల్లో కూడా ప్లేయింగ్ కార్డులు కూడా ఆడుతున్నారు. దీంతో కార్మికులు, యువత వాటికి బానిసలై అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. యువత ఎక్కువగా ఆన్‌లైన్ మట్కా, బెట్టింగ్ వంటికి అలవాటుపడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆన్‌లైన్ మట్కాలో తమని ఎవరూ గుర్తించలేరని అప్పు చేసి మరీ ఆడుతున్నారు. ప్రధానంగా కృష్ణాపురం జీరోరోడ్డు, యల్లనూరు రోడ్డు, సీబీరోడ్డు పలు కాలనీలలో ఉన్న టీస్టాళ్లలో యువత ఆన్‌లైన్ మట్కా ఆడుతున్నారు. రోజూ పురపాలికలో వందల సంఖ్యలో యువత రూ.లక్షలు వీటి కోసం వెచ్చిస్తున్నారని అధికారులు అంచనా వేస్తున్నారు. పోలీసులకు మామూళ్లు అందుతుండటం వల్లే ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. తాడిపత్రి పట్టణంలో మట్కా, ఇతర జూదాలపై ప్రత్యేక దృష్టి సారించాం. ఇటీవల ఎక్కువైన ఆన్‌లైన్ మట్కా మీద కూడా నిఘా పెంచాం. తాడిపత్రి పట్టణంలో పలు కాలనీల్లో మహిళలు, వృద్ధులతో ఎక్కువగా మట్కా రాయిస్తున్నారు. వారిని అడ్డం పెట్టుకుని మట్కా రాయిస్తున్న వారిపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నాం. అటువంటి వారిని బైండోవర్ చేసి జిల్లా బహిష్కరణ చేసేందుకు చర్యలు చేపడతాం.

# గడప గడపన నిలిచిన ప్రగతి పనులు



హిందూపురం:ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం 'గడప గడపకు మన ప్రభుత్వం' అనే కార్యక్రమాన్ని చేపట్టింది. ఆయా ప్రాంతాల ప్రజా ప్రతినిధులు గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి హామీలు ఇస్తు న్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం ఒక్కో సచివాలయం పరిధిలో సమస్యల పరిష్కారం కోసం రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసింది. కానీ, పురపాలికల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టేందుకు బిల్లుల భయంతో గుత్తేదారులు ఆసక్తి చూపడం లేదు.సిమెంటు రోడ్లు, మురుగు కాలువల ఏర్పాటుకు టెండర్లు పిలిచినా.. గుత్తేదారులు ముందుకు రావడం లేదు. మూడేళ్లుగా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో పట్టణ వార్డుల్లో ఎక్కడ చూసినా సమస్యలు తిష్టవేశాయి. ఆరు నెలలవుతున్నా నిధులు ఆశించిన స్థాయిలో విడుదల కాకపోవడం.. ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనుల ప్రతిపాదనలు పంపడంలో జాప్యం చేయడం.. బిల్లులు రావనే భయంతో టెండర్లు వేసేందుకు గుత్తేదారులు ఆసక్తి చూపకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే మిగిలిపోయాయి. శ్రీసత్యసాయి జిల్లా పరిధిలోని వార్డు సచివాలయాలకు 118 పనులు మంజూరు చేయగా 92 పనులు నేటికీ ప్రారంభం కాలేదు. పురోగతిలో 22 పనులు ఉండగా పూర్తయినవి 4 మాత్రమే. 118 అభివృద్ధి పనులకు రూ.10.19 కోట్లు నిధులు యంజూరయ్యాయి. రెండు, మూడుసార్లు టెండర్లు పిలిచినా స్పందన కనిపించకపోవడంతో ప్రజాప్రతినిధులు పనులు చేయాలని గుత్తేదారులపై ఒత్తిడి తెస్తున్నారు. పనులు గుర్తించి టెండరు ప్రక్రియ నిర్వహించి పనులు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. కొన్ని పనులు పూర్తి చేయించాము. 30 శాతం పనులు పురోగతిలో ఉన్నాయి. పదిరోజుల్లో అన్ని పనులకు టెండరు ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం.

# నగరపాలికలో నిధుల వేట




తిరుపతి :తిరుపతి నగరపాలక సంస్థ వార్షిక ఆదాయం రూ.120 కోట్లు. ఇప్పటికే జగనన్న కాలనీలు, స్మార్ట్‌సిటీ పనులు, ఇతర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలకు రూ.65 కోట్ల పనులు కౌన్సిల్ ద్వారా ఆమోదించింది. అద నంగా మాస్టర్‌ప్లాన్ కోసం ఆమోదించిన నిధులతో రూ.100 కోట్లకు పైగా సాధారణ నిధుల నుంచే వినియోగించాల్సి రావడంతో భవిష్యత్ అవసరాలు తీర్చడం కష్టతరంగా మారనుంది. నిధుల సేకరణకు పన్నుల వసూళ్లపై దృష్టి సారించి ఒత్తిడి చేస్తున్నారు. తిరుపతిలో మాస్టర్‌ప్లాన్ రోడ్లలో కొన్ని ప్రారంభమై నిర్మాణంలో ఉండగా.. కొత్తగా 13.77 కి.మీ నిడివిగల మరో 13 రోడ్ల నిర్మాణాల్ని మార్చి 31 నాటికి పూర్తి చేయనున్నట్లు ప్రకటించారు. వీటికి నిధులు సమకూర్చడంలో కౌన్సిల్, అధికారులు అవలంబిస్తున్న వైఖరి విమర్శలకు తావిస్తోంది. నగరపాలిక పరిధిలోని 13 మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణానికి రూ.40 కోట్లు అవసరమని ప్రాథమికంగా అంచనా వేశారు. ఇందుకు నిధుల సమీకరణ సులభమని తితిదే నుంచి రావాల్సిన పన్ను బకాయిల్లో ప్రస్తుతానికి రూ.9 కోట్లు రాబట్టనున్నట్లు ప్రకటించారు. రెండేళ్లుగా అవీ ఆగిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి అభివృద్ధికి రూ.193 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయిస్తూ జీవో జారీ చేసినా రూపాయి కూడా విడుదల కాలేదు. మిగిలిన రూ.31 కోట్లు నగరపాలిక అత్యవసరాల కోసం బ్యాంకుల్లో డిపాజిట్ చేసిన రూ.40 కోట్లపై రుణం తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. తితిదే నుంచి సానుకూల స్పందన రాకపోవడం, డిపాజిట్లపై రుణం పొందేందుకు నిబంధనలు అడ్డురావడంతో నిధుల సమీకరణపై సందిగ్ధం ఏర్పడింది. చేసేది లేక నగరపాలిక సాధారణ నిధుల నుంచి రూ.37.61 కోట్లు రాబట్టాలని కౌన్సిల్‌లో ప్రతిపాదించి ఆమోదించారు. అధికారులు అవలంబిస్తున్న వైఖరి విమర్శలకు తావిస్తోంది. నగరపాలిక పరిధిలోని 13 మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణానికి రూ.40 కోట్లు అవసరమని ప్రాథ మికంగా అంచనా వేశారు. ఇందుకు నిధుల సమీకరణ సులభమని తితిదే నుంచి రావాల్సిన పన్ను బకాయిల్లో ప్రస్తుతానికి రూ.9 కోట్లు రాబట్టనున్నట్లు ప్రకటించారు. మిగిలిన రూ.31 కోట్లు నగరపాలిక అత్యవసరాల కోసంఇంజినీరింగ్ అధికారులు తయారు చేసిన మాస్టర్‌ప్లాన్ రోడ్ల ర్మాణ పనులు కోసం రూ.37.61 కోట్లు వెచ్చించాలని నిర్ణయించారు. నగరపాలికకు స్మార్ట్‌సిటీ నిధులు తప్ప ఇతర మార్గాల్లో రావడం లేదు. రెండేళ్లుగా అవీ ఆగిపోయాయి అన్ని దారులు మూసుకుపోవడంతో నగరంలో పన్ను బకాయిదారులకు గతంలో ఎన్నడూ లేని విధంగా తాఖీదులు జారీ చేయడం, మార్చి వరకు గడువు ఉన్నా.. ఇప్పటికిప్పుడు చెల్లించాలని నెల రోజులుగా వార్డు సచివాలయ సిబ్బంది భవన యజమానులపై ఒత్తిడి పెంచారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**